జనం రిపోర్టర్ — జన శ్రేయస్సే మా బాధ్యత

# జనం
రిపోర్టర్ తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక
ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న
జనం రిపోర్టర్
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను.
అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు
సంప్రదించండి: 9398 15 6948

సంపుటి : 01 సంచిక : 325, ఎడిటర్: మార్పు సాయి కుమార్ పేజీలు : 08, వెల రూ. 5రూ/ శనివారం -29 - మార్చి - 2025

Published From, Guntur : Circulatedat,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna,Kurnool ,Srikakulam, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad



## కేంద్రం సంచలనం..
## ఇక మీ మెసెజ్‌లు అన్నీ చదివేస్తారు


మీ అకౌంట్ ఖాతాలకు వాట్సప్, ఈ మెయిల్‌తోపాటు టెలిగ్రాఫ్‌ను యాక్సెస్ చేసుకోవచ్చు

ఆదాయపు పన్ను బిల్లు -2025ను అనుసరించి ఈ తరహా చర్యలు ఉంటాయి క్రిప్టోకరెన్సీ వంటి వర్చువల్ ఆస్తులు విస్మరించబడకుండా చూసుకోవడానికి ఇది సహాయపడుతుంది



## మయన్మార్‌ను అన్ని విధాలుగా ఆదుకుంటాం : ప్రధాని మోదీ

- మయన్మార్ ను కుదిపేసిన భూకంపంపై ప్రధాని మోదీ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం
- ఓ భవనం కూలడంతో శిథిలాల కింద 50 మంది చిక్కుకున్నారు
- భూమి లోపల.. పది కిలోమీటర్ల మేర భూకంపం



## పాలమూరు ఎత్తిపోతలకు జాతీయ హోదా కుదరదు

### కృష్ణానదీ జలాలపై తెలంగాణ, ఏపీ మధ్య వివాదం

దిల్లీ: పాలమూరు ఎత్తిపోతల పథకానికి జాతీయ హోదా కల్పించాలంటూ తెలంగాణ ప్రభుత్వం చేసిన ప్రతిపాదనను కేంద్ర ప్రభుత్వం తిరస్కరించింది. కృష్ణానదీ జలాలపై తెలంగాణ, ఏపీ మధ్య వివాదం కోర్టులో ఉన్న నేపథ్యంలో జాతీయ హోదా సాధ్యం కాదని జల్‌శక్తి శాఖ స్పష్టం చేసింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనలను తిరిగి పంపినట్లు లోక్‌సభకు కేంద్రం వెల్లడించింది. 2024 డిసెంబర్‌లోనే ఈ ప్రక్రియ చేపట్టినట్లు తెలిపింది. ఈ మేరకు ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అడిగిన ప్రశ్నకు జల్‌శక్తిశాఖ లిఖితపూర్వక సమాధానం ఇచ్చింది.

బీఆర్ఎస్ ప్రభుత్వ కృషి ఫలితమే

## తెలంగాణకు బీవైడీ..

- 2023లోనే 10 బిలియన్ డాలర్ల పెట్టుబడికి బీవైడీ, ఒలెక్ట్రా అంగీకారం కుదుర్చుకున్నాయి
- బీవైడీ కంపెనీ రాష్ట్రానికి రావడం ఫార్ములా–ఈ రేసు ప్రత్యక్షఫలితం



హైదరాబాద్: రాష్ట్రానికి బీవైడీ కార్ల సంస్థ పెట్టుబడి రావడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంతోషం వ్యక్తంచేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ విధానాల వల్లే రాష్ట్రానికి బీవైడీ సంస్థ వచ్చిందన్నారు. 2023లోనే 10 బిలియన్ డాలర్ల పెట్టుబడికి బీవైడీ, ఒలెక్ట్రా అంగీకారం కుదుర్చుకున్నాయని చెప్పారు. బీవైడీ కంపెనీ రాష్ట్రానికి రావడం ఫార్ములా–ఈ రేసు ప్రత్యక్షఫలితమని వెల్లడించారు. బీవైడీ రాకకు ఏండ్ల తరబడి కష్టపడిన అందరికి ఎక్స్ వేదికగా అభినందనలు తెలిపారు. 'బీఆర్ఎస్ ప్రభుత్వ కృషితోనే తెలంగాణకు

మిగతా 2లో

బ్రిటీష్ వాళ్లు ఒక్క ఇంగ్లీష్ ని మాత్రమే వదిలేసి...

## అంతా తీసుకుపోయారు

- కమ్యూనికేషన్ రంగంలో ప్రైవేట్ సంస్థల ఎంట్రీ గేమ్ ఛేంజర్
- అందరం కలిసి కృషి చేస్తే ఇండియా నెంబర్ వన్ స్థానానికి చేరుకుంటుంది
- 2014లో ప్రపంచంలో పదో ఆర్థిక వ్యవస్థగా ఉన్న భారత్ ఇప్పుడు ఐదో స్థానానికి చేరుకుంది
- మద్రాస్ ఐఐటీ ఎన్నో విషయాలలో నెంబర్ వన్ గా ఉంది
- మద్రాస్ ఐఐటీలో 35 నుంచి 40 శాతం మంది తెలుగు విద్యార్థులే ఉన్నారు



అమరావతి: కొంతకాలంగా భారత్ వృద్ధిరేటు ప్రపంచంలోనే అత్యధికంగా ఉందని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. 2014లో ప్రపంచంలో పదో ఆర్థిక వ్యవస్థగా ఉన్న భారత్ ఇప్పుడు ఐదో స్థానానికి చేరుకుందని చెప్పారు. యావత్ ప్రపంచం ఇప్పుడు భారత్ వైపే చూస్తోందని అన్నారు. మద్రాస్ ఐఐటీలో నిర్వహించిన 'ఆల్ ఇండియా రీసెర్చ్ స్కాలర్స్ సమ్మిట్ 2025' కార్యక్రమానికి చంద్రబాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆయన ప్రసంగిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. మద్రాస్ ఐఐటీ ఎన్నో విషయాలలో నెంబర్ వన్ గా ఉందని చంద్రబాబు కితాబునిచ్చారు. ఎన్నో రకాల ఆన్ లైన్ కోర్సులు కూడా అందిస్తోందని చెప్పారు. ఐఐటీ మద్రాస్ స్టార్టప్ లలో 80 శాతం సక్సెస్ అవుతున్నాయని తెలిపారు. స్టార్టప్ అగ్నికుల్ మంచి విజయాన్ని అందుకుందని చెప్పారు. మద్రాస్ ఐఐటీలో 35 నుంచి 40 శాతం మంది తెలుగు విద్యార్థులే ఉన్నారని అన్నారు. ఐఐటీలను స్థాపించడం దేశ విద్యారంగంలో గొప్ప ముందడుగు అని చెప్పారు.

మిగతా 2లో

### వచ్చే ఖరీఫ్ నాటికి మరింత సమర్థవంతంగా ధాన్యం కొనుగోళ్లు



- విజయవాడలో సివిల్ సప్లయిస్ లిమిటెడ్ బోర్డు సమావేశం
- మంత్రి నాదెండ్ల మనోహర్ అధ్యక్షతన సమావేశం
- ఖరీఫ్ సీజన్ లో రైతుల నుంచి సేకరించిన ధాన్యం వివరాలపై మంత్రి సమీక్ష

2లో



## తీవ్ర విషాదం...
## భూకంపం తీవ్రతకు కుప్పకూలిన వెయ్యి పడకల ఆసుపత్రి

మయన్మార్, థాయ్ లాండ్ ను వణికించిన భూకంపం మయన్మార్ రాజధానిలో కుప్పకూలిన వెయ్యి పడకల ఆసుపత్రి ఇక్కడే అత్యధిక ప్రాణనష్టం ఉంటుందని అంచనా

ఏప్రిల్ 3 న థాయ్‌లాండ్..

## శ్రీలంకలో మోదీ పర్యటన..

- మోదీ థాయ్‌లాండ్ ప్రధానమంత్రి పేటోంగ్టార్న్ ఆహ్వానం మేరకు బ్యాంకాక్ వెళ్లనున్నారు
- బిమ్ స్టెక్ కూటమిలో భారతదేశం, శ్రీలంక, థాయ్‌లాండ్, బంగ్లాదేశ్, మయన్మార్, నేపాల్, భూటాన్ దేశాలు సభ్యులు



ఢిల్లీ: భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఏప్రిల్ 3 నుండి 6 వరకు థాయ్‌లాండ్, శ్రీలంక పర్యటనలో పాల్గొననున్నారు. ఈ విషయాన్ని కేంద్ర విదేశాంగ శాఖ అధికారికంగా ప్రకటించింది. మోదీ థాయ్‌లాండ్ ప్రధానమంత్రి పేటోంగ్టార్న్ ఆహ్వానం మేరకు బ్యాంకాక్ వెళ్లనున్నారు. బే ఆఫ్ బెంగాల్ ఇనీషియేటివ్ ఫర్ మల్టీ–సెక్టోరల్ టెక్నికల్ అండ్ ఎకనామిక్ కోఆపరేషన్ ( బిమ్ స్టెక్ ) సదస్సులో పాల్గొనడం ప్రధాన అంశం. కూటమి కీలక భేటీ బిమ్ స్టెక్ కూటమిలో

మిగతా 2లో

మహిళలు తలుచుకుంటే

## ఏదైనా చేయగలరు



హైదరాబాద్: కేరళలోని వాయనాడ్ జిల్లాలో పలు మహిళా సాధికారత ప్రాజెక్టుల కు కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకాగాంధీ శంకుస్థాపన చేశారు. ఈ అభివృద్ధి ప్రాజెక్టులు మహిళల నేతృత్వంలో పనిచేస్తాయని చెప్పారు. వాయనాడ్ జిల్లాలోని తన్విన్వాల్ గ్రామ పంచాయతీ లో జరిగిన శంకుస్థాపన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రియాంకాగాంధీ మాట్లాడుతూ.. ఇవాళ నేను ఆధునిక అంగన్వాడీ కేంద్రమైన టేక్ ఎ బ్రేక్ సెంటర్కు శంకుస్థాపన చేశానని, ఇది పర్యాటకులకు విశ్రాంతి కేంద్రంగా, వినోద కేంద్రంగా పనిచేస్తుందని చెప్పారు. ఈ కేంద్రాన్ని మహిళా సంఘాల మహిళలు ఆపరేట్ చేస్తారని తెలిపారు. ఈ కేంద్రంలో కెఫటేరియా,

మిగతా 2లో

# 11రోజుల్లో 12 బిల్లులు..
# మూడు తీర్మానాలు..

## శాసనసభా పర్వంలో కీలకాంశాలివే!

- రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, అప్పులపై చర్చ
- 3 లక్షల 5 వేల కోట్ల రూపాయిల పైగా అంచనా వ్యయంతో వచ్చే ఆర్థిక సంవత్సరం 2025-26 కు బడ్జెట్
- తెలంగాణా షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డ్ తెగల రిజర్వేషన్ల హేతుబద్దీకరణ బిల్లు 2025 ద్వారా ఎస్సీ లో 59 కులాల వర్గీకరణ కు ఆమోదం




హైదరాబాద్: తెలంగాణా శాసన సభా సమావేశాలు రాష్ట్ర ద్రవ్య వినియోగ బిల్లు 2025 ను ఆమోదించిన అనంతరం గత రాత్రి పొద్దుపోయాక నిరవధికంగా వాయిదా పడ్డాయి. ఈ నెల 12న ప్రారంభం అయిన బడ్జెట్ సమావేశాలు 11రోజులలో రాష్ట్ర వార్షిక బడ్జెట్ ను ఆమోదించటంతో పాటూ, 12బిల్లులను, మూడు తీర్మానాలనూ ఆమోదించారు. ఈ సమావేశాల్లో 142 ప్రసంగాలు జరిగాయి, అధికార ప్రతిపక్షాల మధ్య వాద ప్రతివాదాలు, వాడి వేడి చర్చలు సాగాయి.

**మూజువాణీ ఓటుతో ద్రవ్య వినియోగ బిల్లు 2025 ఆమోదం**

ప్రధానంగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, అప్పులపై చర్చ సాగింది. మొత్తం 12రోజుల్లో 97 గంటల పైగా వివిధ కార్యకలాపాలను శాసనసభ నిర్వహించింది. 3 లక్షల 5 వేల కోట్ల రూపాయిల పైగా అంచనా వ్యయంతో


మిగతా 2లో



2లో

## కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు గుడ్ న్యూస్.. డీఏ 2 శాతం పెంపుకు కేబినెట్ ఆమోదం

- జూలై ఒకటి నుంచి చెల్లించాల్సిన డియర్‌నెస్ అలవెన్స్ రేటు 53శాతం నుంచి 55శాతానికి పెరిగింది
- కేంద్రం నిర్ణయంతో కేంద్ర ప్రభుత్వంలోని దాదాపు కోటిమందికిపైగా ఉద్యోగులకు లబ్ధి



2లో

## త్రిభాషా సూత్రాన్ని అంగీకరించేది లేదు

- త్రిభాషా సూత్రం, డీలిమిటేషన్ పై విజయ్ పార్టీ కీలక తీర్మానం

## 'ప్రజాస్వామ్య స్ఫూర్తిని నిలబెట్టిన మిమ్మల్ని చూసి గర్వపడుతున్నా'

- స్థానిక సంస్థల ఉప ఎన్నికల్లో విజయంపై వైఎస్ జగన్ హర్షం
- ఎల్లప్పుడూ పార్టీకి వెన్నుముకలా నిలుస్తున్న కార్యకర్తలకు నా హ్యాట్సాఫ్
- పార్టీ కేడర్ అభినందనలు తెలిపిన వైఎస్ జగన్



తాడేపల్లి : స్థానిక సంస్థల ఉప ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపునకు కృషి చేసిన ప్రతీ ఒక్కరికీ అభినందనలు తెలియజేశారు వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి. ఈ మేరకు వైఎస్ జగన్ తన సోషల్ మీడియా అకౌంట్'ఎక్స్' ద్వారా వైఎస్సార్‌సీపీ విజయంపై హర్షం వ్యక్తం చేశారు.'స్థానిక సంస్థల ఉప ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపునకు పనిచేయటం హర్షించదగ్గ విషయం. స్థానిక సంస్థల ఉప ఎన్నికల్లో కూటమి పార్టీలకు ఎలాంటి

మిగతా 2లో

జనం
రిపోర్టర్ తెలుగు దినపత్రిక
శనివారం - 29 - మార్చి - 2025

## తీవ్ర విషాదం... భూకంపం తీవ్రతకు
# కుప్పకూలిన వెయ్యి పడకల ఆసుపత్రి

మయన్మార్, థాయ్ లాండ్ : భారీ భూకంపం మయన్మార్, థాయ్ లాండ్ లను వణికించింది. భూకంప తీవ్రతకు ఎన్నో భవంతులు కుప్పకూలిపోయాయి. శిథిలాల కింద ఎంత మంది ప్రాణాలు కోల్పోయారో అంచనా వేయలేని పరిస్థితి ఉంది. మరోవైపు మయన్మార్ రాజధాని నేపిడాలో వెయ్యి పడకల ఆసుపత్రి కుప్పకూలింది. ఎక్కువ ప్రాణ నష్టం, అత్యధికంగా క్షతగాత్రులు ఇక్కడే ఉంటారని భావిస్తున్నారు. ఈ ఆసుపత్రిని కొత్తగా నిర్మించారు. ఇంకా పేరు కూడా పెట్టలేదు. ఆసుపత్రి శిథిలాల్లో తమ ఆత్మీయుల కోసం ఎంతో మంది గాలిస్తున్నారు. ఈ ప్రాంతంలో తీవ్ర ఆందోళన నెలకొంది. థాయ్ లాండ్, మయన్మార్ తో పాటు ఇండియా, చైనా, బంగ్లాదేశ్, వియత్నాం సహా పలు తూర్పు ఆసియా దేశాల్లో ప్రకంపనలు వచ్చాయి. 7.7, 6.4, 4.9 తీవ్రతతో మూడు భూకంపాలు వచ్చాయి. మయన్మార్ లోని మాండలేలో మసీదు కూలి దాదాపు 20 మంది ప్రాణాలు కోల్పోయారు. టవుంగూలో పునరావాస కేంద్రం కుప్పకూలి ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. రెండు దేశాల్లో సహాయక కార్యక్రమాలు ముమ్మరంగా సాగుతున్నాయి. భారీ సంఖ్యలో ప్రాణనష్టం జరిగి ఉంటుందని అంచనా వేస్తున్నారు. శిథిలాలు తొలగిస్తున్న కొద్దీ మృతదేహాలు బయటపడుతున్నాయి.

## కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు గుడ్ న్యూస్..
## డీఏ 2 శాతం పెంపుకు కేబినెట్ ఆమోదం

ఢిల్లీ: కేంద్ర ప్రభుత్వంలోని ఉద్యోగులకు ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం శుభవార్త చెప్పింది. డియర్‌నెస్ అలవెన్స్ (కరవు భత్యం) 2 శాతం పెంచింది. డీఏ పెంపు ప్రతిపాదనలకు కేంద్ర మంత్రివర్గం ఆమోద ముద్రవేసింది. తాజా నిర్ణయంతో జూలై ఒకటి నుంచి చెల్లించాల్సిన డియర్‌నెస్ అలవెన్స్ రేటు 53శాతం నుంచి 55శాతానికి పెరిగింది. కేంద్రం నిర్ణయంతో కేంద్ర ప్రభుత్వంలోని దాదాపు కోటిమందికిపైగా ఉద్యోగులకు లబ్ధి చేకూరనున్నది. ఇందులో 48లక్షల మంది ఉద్యోగులు, 67లక్షల మంది పెన్షనర్లు ఉన్నారు. ప్రస్తుతం 7వ వేతన సంఘం సిఫార్సుల ప్రకారం ఉద్యోగుల జీతభత్యాలు నిర్ణయిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం సాధారణంగా ఏటా రెండుసార్లు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల డీఏ పెంచుతుంది. ఇది జనవరి, జూలైల్లో జరగాల్సి ఉన్నప్పటికీ ఏటా మార్చి, అక్టోబరులో ప్రకటిస్తూ వస్తోంది. ఆలస్యంగా ప్రకటించినా.. బకాయిలతో కలిపి జనవరి, జూలై నుంచే చెల్లిస్తారు. ముఖ్యంగా డీఏ సవరణ కోసం ఆల్ ఇండియా కన్జ్యూమర్ ప్రైస్ ఇండెక్స్ ఫర్ ఇండస్ట్రియల్ వర్కర్స్‌ను ప్రాతిపదికగా తీసుకుంటుంది. ఇదే ద్రవ్యోల్బణాన్ని అంచనా వేస్తుంది. గతేడాది అక్టోబర్‌లో దీపావళి కానుకగా డీఏ 3 శాతం పెంచిన విషయం తెలిసిందే. కేంద్రం డీఏను సరవించిన నేపథ్యంలో రాష్ట్రాలు సైతం తమ ఉద్యోగులకు ఆ మేరకు డీఏ పెంచే అవకాశం ఉంటుంది.

## మయన్మార్‌ను అన్ని విధాలుగా ఆదుకుంటాం : ప్రధాని మోదీ



ఢిల్లీ : మయన్మార్ ను కుదిపేసిన భూకంపంపై ప్రధాని మోదీ తీవ్ర దిగ్ర్భాంతిని వ్యక్తం చేశారు. మయన్మార్‌ను అన్ని విధాలుగా ఆదుకునేందుకు సిద్ధంగా ఉందని ప్రకటించారు. మయన్మార్, థాయ్‌లాండ్‌లను భూకంపం కుదిపేసింది. భూకంపం ధాటికి భవనాలు ఊగాయి. బహుళజాతి భవనాలు నేల మట్టమయ్యాయి. ఓ భవనం కూలడంతో శిథిలాల కింద 50 మంది చిక్కుకున్నారు. నేల మట్టమైన భవనాల కింద వేలాది మంది ఉన్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. భారీ భూకంపంతో వేలాది భారీ నిర్మాణాలు నేల మట్టమయ్యాయి. భారీ ఆస్తి నష్టం సంభవించింది. ముఖ్యంగా మయన్మార్‌లో వరుసగా స్వల్ప వ్యవధిలో రిక్టర్ స్కేలుపై 7.7,6.4 భూకంప తీవ్రత నమోదైంది. ఆ భూకంపంపై ప్రధాని మోదీ దిగ్ర్భాంతిని వ్యక్తం చేశారు. మయన్మార్‌ను ఆదుకునేందుకు భారత్ సిద్ధంగా ఉందని తెలిపారు. అందరి భద్రత, శ్రేయస్సు కోసం ప్రార్థిస్తున్నట్లు ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. భూకంపం ప్రభావం నేపథ్యంలో మయన్మార్, థాయిలాండ్ దేశాలతో కేంద్రం సంప్రదింపులు జరుపుతుంది. అవసరమైన సహాయాన్ని అందించేందుకు సిద్ధమైంది.

భూమి లోపల.. పది కిలోమీటర్ల మేర భూకంపం

మయన్మార్ వాయువ్య భాగమైన సాగైంగ్‌కు 16కిలోమీటర్ల దూరంలో 10కిలోమీటర్ల లోతులో భూకంపం సంభవించినట్లు యునైటెడ్ స్టేట్స్ జియోలాజికల్ సర్వే తెలిపింది. మయన్మార్‌లో గతంలో కూడా సాగైంగ్‌కు భూకంపాలు సంభవించిన చరిత్ర ఉంది. ఈసారి కూడా అదే ప్రాంతంలో భూకంపం రావడం గమనార్హం.

# త్రిభాషా సూత్రాన్ని అంగీకరించేది లేదు

తమిళనాడు: జాతీయ విద్యావిధానంలోని త్రిభాషా సూత్రాన్ని, నియోజవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్)ను తమిళ పార్టీలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్న సంగతి తెలిసిందే. కేంద్ర ప్రభుత్వంపై ద్రవిడ పార్టీలు విమర్శలు గుప్పిస్తున్నాయి. తాజాగా త్రిభాషా సూత్రాన్ని, డీలిమిటేషన్ ను వ్యతిరేకిస్తూ సినీ హీరో విజయ్ పార్టీ తమిళగ వెట్రి కళగం (టీవీకే) తీర్మానాలు చేసింది. తమిళనాడులోని తిరువన్మయూర్ లో టీవీకే తొలి జనరల్ కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేసింది. ఈ సమావేశంలో పార్టీ అధినేత విజయ్ కూడా పాల్గొన్నారు. ఈ సమావేశంలో వక్ఫ్ సవరణ బిల్లుతో సహా మొత్తం 17 తీర్మానాలను పార్టీ ఆమోదించింది. జాతీయ విద్యావిధానంలోని మూడు భాషల విధానం ఫెడరలిజానికి విరుద్ధమని పార్టీ అభిప్రాయపడింది. త్రిభాషా సూత్రాన్ని తాము అంగీకరించేది లేదని తెలిపింది. డీలిమిటేషన్ తో దక్షిణాది రాష్ట్రాల్లో సీట్లు తగ్గుతాయని చెప్పింది. డీలిమిటేషన్ ను వ్యతిరేకిస్తామని చెప్పింది. ఇదే సమయంలో డీఎంకే ప్రభుత్వంపై విమర్శలు గుప్పించింది. ఉద్యోగుల పాత పెన్షన్ పథకంపై ప్రభుత్వం తప్పుడు వాగ్దానాలు చేసిందని విమర్శించింది. రాష్ట్రంలో డ్రగ్స్ వాడకం పెరిగిపోయిందని, దీన్ని నియంత్రించడంలో ప్రభుత్వం విఫలమయిందని దుయ్యబట్టింది. శ్రీలంక అరెస్ట్ చేసిన భారతీయ మత్స్యకారుల అంశంపై స్పందిస్తూ... మత్స్యకారులకు టీవీకే అండగా ఉంటుందని తెలిపింది.

## బీఆర్ఎస్ ప్రభుత్వ కృషి ఫలితమే
# తెలంగాణకు బీవైడీ..

మొదటి పేజి తరువాయి



'బీఆర్ఎస్ ప్రభుత్వ కృషితోనే తెలంగాణకు బీవైడీ సంస్థ వచ్చింది. నాడు బీఆర్ఎస్ చేసిన కృషి.. నేడు ఫలితించింది. దిగ్గజ కంపెనీ భారీ పెట్టుబడితో యువతకు ఉపాధి అవకాశాలు వస్తాయి. ఫార్ములా-ఈ రేసు నిర్వహణతో ప్రపంచం దృష్టిని తెలంగాణ ఆకర్షించింది. ప్రభుత్వాలు మంచి విధానాలు ప్రవేశపెడితే నీఛమైన రాజకీయాలను అధిగమించి మంచి ఫలితాలు వస్తాయి. తాము ప్రవేశపెట్టిన తెలంగాణ మొబిలిటీ వ్యాలీ, ఈవీ విధానం వల్లే ఈ రోజు బీవైడీ తెలంగాణకు వచ్చింది. తెలంగాణ మొబిలిటీ వ్యాలీ, ఈవీ పాలసీ భాగంగానే ఫార్ములా-ఈ రేస్‌ను నిర్వహించాం. తమ విధానాల వల్లే తెలంగాణకు ఇంత భారీ పెట్టుబడి వచ్చింది. ఈ పెట్టుబడి కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి అభినందనలు.' అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.

## మహిళలు తలుచుకుంటే
# ఏదైనా చేయగలరు

మొదటి పేజి తరువాయి



ఈ కేంద్రంలో కెఫటేరియా, పార్కు ఉన్నాయని, అవి కూడా మహిళల నేతృత్వంలోనే కొనసాగు తాయని అన్నారు. ఈ కేంద్రాన్ని మహిళలు నడుపడం అద్భుతంగా ఉంటుందని చెప్పారు. పురుషులు తరచూ మహిళల శక్తిని తక్కువ అంచనా వేస్తుంటారని, కానీ మనం తలుచుకుంటే ఏదైనా చేయగలమని గ్రామానికి చెందిన మహిళలను ఉద్దేశించి ప్రియాంకాగాంధీ వ్యాఖ్యానించారు. ఇంటిని, కుటుంబాన్ని మనం అద్భుతంగా నడుపుతున్నామని, మనం ఏ పనిచేసినా, అది కార్యాలయంలో అయినా, వ్యాపారంలో అయినా అంకితభావంతో చేస్తామని చెప్పారు. తన్విహాల్ పంచాయతీ ఏరియా మంచి పర్యాటక ప్రాంతమని, ఈ ఏరియాలో సహజ అందాలు అద్భుతంగా ఉన్నాయని, ఇలాంటి ఏరియాలో మహిళకు సంబంధించిన అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేయడం తనకు సంతోషంగా ఉందని చెప్పారు.

# వచ్చే ఖరీఫ్ నాటికి మరింత సమర్థవంతంగా ధాన్యం కొనుగోళ్లు

విజయవాడ: విజయవాడలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ లిమిటెడ్ 227వ బోర్డు సమావేశం మంత్రి నాదెండ్ల మనోహర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సంస్థ అభివృద్ధికి, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించే దిశగా పలు నిర్ణయాలు తీసుకున్నారు. గత ఖరీఫ్ సీజన్‌లో రైతుల నుంచి సేకరించిన ధాన్యం వివరాలను మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఈ ఖరీఫ్ సీజన్‌లో 5,61,216 మంది రైతుల నుంచి 35,48,724 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామని, దీనికి గాను రూ.8,138 కోట్ల నగదును రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు. రాబోయే ఖరీఫ్ సీజన్ నాటికి ధాన్యం కొనుగోలును మరింత సమర్థవంతంగా నిర్వహించడానికి ఆర్‌ఎస్కేలకు శిక్షణ ఇవ్వాలని నిర్ణయించారు. ఏప్రిల్ నెల నుంచి రబీ కొనుగోళ్లకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆయన వెల్లడించారు. పేద ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న దీపం-2 పథకం గురించి మంత్రి ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఈ పథకం ద్వారా ప్రతి పేద కుటుంబానికి సంవత్సరానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందజేస్తామని తెలిపారు. మొదటి ఉచిత సిలిండర్ పొందేందుకు 2025 మార్చి 31 వరకు గడువు ఉందని, ఇప్పటివరకు 98 లక్షల మంది లబ్ధిదారులు ఈ పథకం ద్వారా లబ్ధి పొందారని ఆయన పేర్కొన్నారు. ఈ సిలిండర్లను నాలుగు నెలలకు ఒకసారి బుక్ చేసుకోవచ్చని, పట్టణ ప్రాంతాల్లో 24 గంటల్లో, గ్రామీణ ప్రాంతాల్లో 48 గంటల్లో గ్యాస్ డెలివరీ చేయబడుతుందని తెలిపారు. డెలివరీ అయిన 48 గంటల్లోపు చెల్లించిన మొత్తం లబ్ధిదారుల ఖాతాలో తిరిగి జమ చేయబడుతుంది. ఈ పథకానికి సంబంధించిన సమస్యలు లేదా సమాచారం కోసం టోల్ ఫ్రీ నంబర్ 1967కు కాల్ చేయాలని సూచించారు. వ్యవసాయ ఉత్పత్తుల నిల్వ, భద్రతను మెరుగుపరిచేందుకు ప్రైవేటు గోడౌన్ల వద్ద ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కెమెరాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. దీని ద్వారా గోడౌన్లలోని సరుకు నిల్వలను టెక్నాలజీ ద్వారా పర్యవేక్షించవచ్చు. అంతేకాకుండా, ప్రతి గోడౌన్ పైభాగంలో సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసి గ్రీన్ ఎనర్జీ వినియోగాన్ని ప్రోత్సహించాలని నిర్ణయించారు. విద్యార్థుల మధ్యాహ్న భోజన పథకం కోసం హాస్టల్స్‌కు 1.14 లక్షల మెట్రిక్ టన్నుల సన్న బియ్యం అందిస్తున్నట్లు మంత్రి నాదెండ్ల తెలిపారు. తృణధాన్యాల వినియోగం పెంచేందుకు ప్రజలకు అవగాహన కల్పించాలని, త్వరలో చౌక ధరల దుకాణాల ద్వారా రాగులు, కొర్రలు, సజ్జలు అందించేందుకు చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. దీనికి సంబంధించిన విధివిధానాలను త్వరలో ప్రకటిస్తామని, తృణధాన్యాల ఉత్పత్తిని పెంచేందుకు రైతులకు అవగాహన కల్పిస్తామని మంత్రి తెలిపారు. ఈ సమావేశంలో సివిల్ సప్లై కార్పొరేషన్ చైర్మన్ తోట సుధీర్, ఎండీ మంజీర్ జిలాని, కమిషనర్ సౌరబ్ గౌర్, సివిల్ సప్లై కార్పొరేషన్ సభ్యులు బోడపాటి శ్రీధర్, కడాలి ఈశ్వరి, పద్మజ, ఆనంద్, కోటి, పట్టాభి, తోట పార్థసారథి, మహేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రం సంచలనం..
# ఇక మీ మెసేజ్‌లు అన్నీ చదివేస్తారు

న్యూఢిల్లీ: మరికొద్ది రోజుల్లో కొత్త ఆర్థిక సంవత్సరం ప్రారంభం కానుంది. అలాంటి వేళ కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ లోక్‌సభలో కీలక వ్యాఖ్యలు చేశారు. మీ అకౌంట్ ఖాతాలకు వాట్సప్, ఈ మెయిల్‌తోపాటు టెలిగ్రాఫ్‌ను యాక్సెస్ చేసుకోవచ్చని తెలిపారు. అయితే వాటిని ఆదాయపు పన్ను శాఖ అధికారులు ఓ కంట కనిపెడతారని చెప్పారు. ఆదాయపు పన్ను బిల్లు -2025ను అనుసరించి ఈ తరహా చర్యలు ఉంటాయని పేర్కొన్నారు. లోక్‌సభలో ఆమె మాట్లాడుతూ.. ఈ కొత్త బిల్లు వల్ల కొత్త సాంకేతికతతో పన్ను అమలుకు సంబంధించని వివరాలను ఆమె వివరించారు. క్రిప్టోకరెన్సీ వంటి వర్చువల్ ఆస్తులు విస్మరించబడకుండా చూసుకోవడానికి ఇది సహాయపడుతుందన్నారు. డిజిటల్ ఖాతాల నుండి వచ్చే ఆధారాలను అధికారులు కోర్టులో పన్ను ఎగవేతను నిరూపించడంతోపాటు పన్ను ఎగవేత ఖచ్చితమైన మొత్తాన్ని లెక్కించడానికి ఈ ఆధారాలను అందిస్తాయన్నారు.

ఆదాయపు పన్ను చట్టం 1961 స్థానంలో ఆదాయపు పన్ను బిల్లు -2025ను కేంద్రం తీసుకు వచ్చిందని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు. ప్రభుత్వం లెక్కల్లో చూపని నగదు, చట్టవిరుద్ధ కార్యకలాపాలను గుర్తించడానికి ఈ బిల్లు అనుమతి ఇస్తుందన్నారు. అక్రమ కార్యకలాపాల కోసం వినియోగిస్తున్న లెక్కల్లో చూపని నగదును గుర్తించేందుకు ఈ బిల్లు ఉపయోగపడుతుందని ఆమె వివరించారు. మొబైల్ ఫోన్లలో ఎన్‌క్రిప్ట్ చేసిన సందేశాలు రూ. 250 కోట్ల లెక్కల్లో లేని నగదును బయటపెట్టాయని గణాంకాలతో సహా ఆమె వివరించారు. అలాగే వాట్సాప్ సందేశాలతో క్రిప్టో ఆస్తులకు సంబంధించిన ఆధారాలు గుర్తించినట్లు తెలిపారు. వాట్సాప్ కమ్యూనికేషన్‌లో రూ. 200 కోట్లు లెక్కల్లో లేని నగదును వెలికి తీయడానికి సహాయ పడిందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. ఇక గూగుల్ మ్యాప్స్.. నగదును దాచడానికి తరచు సందర్శించే ప్రదేశాలను గుర్తించడంలో సహాయపడిందని ఆమె వివరించారు. బినామీల ఆస్తి యాజమాన్యాన్ని నిర్ణయించడానికి ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలను సైతం విశ్లేషించామన్నారు. కొత్త బిల్లుతో వాట్సాప్, టెలిగ్రామ్, ఈ మెయిల్ వంటి డిజిటల్ కమ్యూనికేషన్ ప్లాట్‌ఫారమ్‌లను యాక్సెస్ చేసే హక్కును ఆదాయపు పన్ను శాఖ అధికారులకు కల్పిస్తుందని ఆర్థిక మంత్రి వివరించారు. ఇవి కాకుండా అదనంగా, ఆర్థిక లావాదేవీలను దాచడానికి ఉపయోగించే వ్యాపార సాఫ్ట్‌వేర్‌తోపాటు సర్వర్‌లను కూడా ప్రభుత్వం యాక్సెస్ చేస్తుందని స్పష్టం చేశారు. వెల్లడించని ఆదాయం తాలుక వ్యవహారాలను ఈ బిల్లు వెలుగులోకి తీసుకు వస్తుందని ఆమె స్పష్టం చేశారు. ఆదాయపు పన్ను శాఖ సోదాలు, నగదు స్వాధీన సమయంలో.. వర్చువల్ డిజిటల్ స్థలాలను యాక్సెస్ చేయడానికి ఆ శాఖ అధికారులకు అనుమతి ఇస్తుందన్నారు. ఇది ఈ మెయిల్ సర్వర్‌లు, సోషల్ మీడియా ఖాతాలు, ఆన్‌లైన్‌లో పెట్టుబడితోపాటు వాణిజ్య ప్లాట్‌ఫారమ్‌లు, ఆస్తి యాజమానుల వివరాలను నిల్వ చేసే వెబ్‌సైట్‌లను కవర్ చేస్తుందని సోదాహరణగా ఆమె వివరించారు. కొత్త ఆదాయపు పన్ను బిల్లు 2025, ఫిబ్రవరి 13వ తేదీన లోక్ సభలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే.

# 11రోజుల్లో 12 బిల్లులు..మూడు తీర్మానాలు..

మొదటి పేజి తరువాయి



3 లక్షల 5 వేల కోట్ల రూపాయిల పైగా అంచనా వ్యయంతో వచ్చే ఆర్థిక సంవత్సరం 2025-26 కు బడ్జెట్ ను ఆమోదించింది. ఇందుకు అవసరమయిన ద్రవ్య వినియోగ బిల్లు 2025 ను అధికార ప్రతిపక్షాల సభ్యులు తీవ్ర వాదోపవాదల మధ్య మూజు వాణీ ఓటుతో ఆమోదించింది.

సభలో ఈ బిల్లులకు ఆమోదం

సమావేశాల్లో కొన్ని కీలక బిల్లులు ప్రవేశపెట్టి ఆమోదించారు. తెలంగాణ వెనుక బడిన తరగతుల, గ్రామీణ, పట్టణ స్థానిక సంస్థల రిజర్వేషన్ల బిల్లు 2025, స్థానిక సంస్థలు, ఉద్యోగ విద్యారంగాల్లో వెనుకబడిన తరగతులకు 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తూ మరో బిల్లునూ ఆమోదించింది. ఇంకా తెలంగాణా షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డ్ తెగల రిజర్వేషన్ల హేతుబద్ధీకరణ బిల్లు 2025 ద్వారా ఎస్సి లో 59 కులాల వర్గీకరణ కు ఆమోదం తెల్పింది.

మానవ అవయవాలు కణజాల చట్టానికి ఆమోదం

కేంద్ర చట్టాలకు అనుగుణంగా, మానవ అవయవాలు-కణజాల చట్టం 2025 కూ ఆమోదం తెలిపి, అవయవ మార్పిడి చట్టాలను కేంద్ర చట్టాలకు అనుగుణంగా మార్పులు చేసేందుకు మార్గం సుగమం చేసింది. కొన్ని గ్రామాలను మునిసిపాలిటీలలో విలీనం చేసి పాలన సౌలభ్యాన్ని మెరుగు పరచటానికి పురపాలక, పంచాయితీ రాజ్ చట్టాలలో మార్పులు ప్రతిపాదించిన బిల్లులను కూడా ఆమోదించింది.

డీలిమిటేషన్ పై తీర్మానం

బిఆర్ఎస్ సభ్యులు జగదీశ్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు గాను సమావేశాలనుంచి సస్పెండ్ అయ్యారు. ఇక డీలిమిటేషన్ విధి విధానాలను దక్షిణాది రాష్ట్రాలకు నష్టం కలుగని విధంగా మార్చాలనీ కేంద్రాన్ని కోరుతూ శాసన సభలో డీలిమిటేషన్ కు వ్యతిరేకంగా తీర్మానం చేసింది. బంజారా, లంబాడ ప్రజలు మాట్లాడే గోర్ బోలి భాషను రాజ్యాంగం 8 వ షెడ్యూలులో చేర్చాలని ప్రతిపాదిస్తూ మరో తీర్మానం చేశారు.

## ఇది పూజారి ఇచ్చిన రింగ్ కాదమ్మా!: సీఎం చంద్రబాబు



మద్రాస్ : ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు మద్రాస్ ఐఐటీలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐఐటీ విద్యార్థిని సృజన... సీఎం చంద్రబాబును ఓ ప్రశ్న అడిగింది. తాను తెలంగాణలోని కరీంనగర్ కు చెందిన అమ్మాయినని పరిచయం చేసుకున్న సృజన... ప్రతి ఇంట్లో టెక్నాలజీ డెవలప్ అవ్వాలి, ప్రతి ఒక్కరూ ఏఐ, ఎంఎల్ (మెషీన్ లెర్నింగ్) నేర్చుకోవాలి అన్నారు కదా... ఏఐ, తదితర టెక్నాలజీలను మరింత అభివృద్ధి పరిచేందుకు విద్యావ్యవస్థను ఎలా ముందుకు తీసుకెళ్లాలనుకుంటున్నారు? అటువంటి విద్యా వ్యవస్థల్లో ఐఐటీలను ఎలా భాగస్వాములను చేస్తారు? అని ప్రశ్నించింది. అందుకు చంద్రబాబు బదులిచ్చారు. నువ్వు ఎప్పుడు పుట్టావమ్మా అని అ అమ్మాయిని అడిగారు. ఆ అమ్మాయి 1997లో సర్ అని వెల్లడించింది. అయితే నువ్వు పుట్టడానికి రెండేళ్ల ముందే సీఎంను అయ్యాను.... నీది ఏ జిల్లా అని అడిగారు. కరీంనగర్ అని ఆ విద్యార్థిని వెల్లడించింది. అక్కడ్నించి చంద్రబాబు తన ప్రసంగం కొనసాగించారు. "నువ్వు హైదరాబాద్ ను చూసి ఉంటావు... ఎంత డెవలప్ అయిందో తెలుసు కదా. ఎవరికైనా సరే ఆలోచనలు అనేవి ఉండాలి... వాటిని ఆచరణలో పెట్టాలి. భవిష్యత్ అంతా క్వాంటమ్ కంప్యూటింగ్ రంగానిదే. ఐటీ గురించి పెద్దగా ఎవరికీ తెలియని రోజుల్లో నేను ఐటీ గురించి మాట్లాడాను. ఇప్పుడు క్వాంటమ్ కంప్యూటింగ్ అంటే చాలామందికి తెలియదు. ప్రస్తుతం భారతదేశంలో 68 శాతం మంది ఏఐని ఉపయోగిస్తున్నారు. అంతెందుకు... హైదరాబాద్ ను ఎవరు డెవలప్ చేశారు? అని గూగుల్ అంకుల్ ని అడగండి... ఏఐ సాయంతో సమాధానం వస్తుంది. చాలామంది తెలిసో, తెలియకో ఏఐని వినియోగిస్తుంటారు. రియల్ డేటా ఉండాలే కానీ ఏదైనా సాధ్యమే. ఇప్పుడన్నీ సెన్సార్ల సాయంతో అనేక పనులు చక్కబెడుతున్నాం. శరీరంలో గ్లూకోజ్ శాతం ఎంత ఉందో కూడా సెన్సార్లు చెప్పేస్తాయి. దాన్నిబట్టి మనం ఆహారం తీసుకుంటే సరిపోతుంది. నా చేతి వేలికి ఉన్న రింగ్ చూడండి... ఇది ఏ పూజారి ఇచ్చిన ఉంగరమో కాదు... ఏ మూఢ నమ్మకాలతో ధరించిన వస్తువో కాదు. ఇదొక మానిటరింగ్ డివైస్. ఉదయం లేవగానే నా శరీరం సంసిద్ధతను ఈ రింగ్ చెప్పేస్తుంది. స్లీప్ స్కోర్, హార్ట్ బీట్... ఇలా అనేక అంశాలను ఈ రింగ్ వెల్లడిస్తుంది. దాన్ని బట్టి నేను నడుచుకుంటాను" అని వివరించారు.

# ఏప్రిల్ 3 న థాయ్‌లాండ్.. శ్రీలంకలో మోదీ పర్యటన..

మొదటి పేజి తరువాయి

కూటమి కీలక భేటీ

బిమ్ స్టెక్ కూటమిలో భారతదేశం, శ్రీలంక, థాయ్‌లాండ్, బంగ్లాదేశ్, మయన్మార్, నేపాల్, భూటాన్ దేశాలు సభ్యులు.2018లో ఖాట్మండులో 4వ బిమ్ స్టెక్ సదస్సు జరిగింది. 5వ బిమ్ స్టెక్ సమావేశం 2022 మార్చి 22న శ్రీలంకలో వర్చువల్‌గా జరిగింది.ఈసారి 6వ బిమ్ స్టెక్ సమావేశం ముఖాముఖిగా జరుగుతోంది, దీంతో ప్రాంతీయ సహకారం మరింత బలోపేతం కానుంది.భద్రత, వాణిజ్యం, పెట్టుబడులు, ఆహారం, నైపుణ్యాభివృద్ధి వంటి అంశాలపై దేశాధినేతలు చర్చించనున్నారు.

### థాయ్‌లాండ్ పర్యటన

బిమ్ స్టెక్ ఏప్రిల్ 3, 4 తేదీల్లో బ్యాంకాక్‌లో జరగనున్న 6వ బిమ్ స్టెక్ సదస్సులో మోదీ పాల్గొంటారు. 'మహాసాగర్ పాలసీ' కింద ప్రాంతీయ సహకారం పెంపొందించడం ప్రధాన లక్ష్యం. మోదీ థాయ్‌లాండ్ ప్రధానమంత్రి పేటోంగ్టార్న్‌తో సమావేశమై ద్వైపాక్షిక సహకారం, వాణిజ్య అంశాలపై చర్చిస్తారు. భారత ఫస్ట్ నైబర్‌హుడ్ పాలసీ, యాక్ట్ ఈస్ట్ పాలసీ, ఇండో-పసిఫిక్ వ్యూహం ఫలించే విధంగా ఈ పర్యటన ఉండనుంది.



### శ్రీలంక పర్యటన

ప్రధాని మోదీ శ్రీలంక అధ్యక్షుడు అనురకుమార దిశనాయకేను కలవనున్నారు.ఇరు దేశాల మధ్య అభివృద్ధి ప్రాజెక్టులపై చర్చలు జరగనున్నాయి.వివిధ ఒప్పందాలకు ఇద్దరు దేశాధినేతలు సంతకాలు చేయనున్నారు.భారతదేశం శ్రీలంకలో పలు మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు సహకారం అందిస్తోంది, తద్వారా ద్వైపాక్షిక సంబంధాలు మరింత బలపడే అవకాశముంది.

### ప్రాముఖ్యత...

బిమ్ స్టెక్ సమావేశం ద్వారా భారత్ తన వాణిజ్య వ్యూహాత్మక ప్రాధాన్యతను మరింత ముందుకు తీసుకెళ్లనుంది.ఇండో-పసిఫిక్ వ్యూహంలో భాగంగా, బిమ్ స్టెక్ సభ్య దేశాలతో భారతదేశం సంబంధాలను బలోపేతం చేసుకునే అవకాశం ఉంది. శ్రీలంకలో పర్యటన ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలపరిచే దిశగా ఉండనుంది. ఏప్రిల్ 3-6 మధ్య ప్రధాని మోదీ థాయ్‌లాండ్, శ్రీలంక పర్యటన,6వ బిమ్ స్టెక్సదస్సులో పాల్గొనడం, ప్రాంతీయ సహకారం పెంపొందించడంపై దృష్టి థాయ్‌లాండ్ ప్రధానమంత్రి, శ్రీలంక అధ్యక్షుడితో ద్వైపాక్షిక చర్చలు, భద్రత, వాణిజ్యం, అభివృద్ధి ప్రాజెక్టులపై ఒప్పందాలు.ఈ పర్యటన ద్వారా భారతదేశం,బిమ్ స్టెక్ ప్రాంతంలో తన నాయకత్వ స్థానాన్ని మరింత బలోపేతం చేసుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది.

## 'ప్రజాస్వామ్య స్ఫూర్తిని నిలబెట్టిన
# మిమ్మల్ని చూసి గర్వపడుతున్నా'

మొదటి పేజి తరువాయి



స్థానిక సంస్థల ఉప ఎన్నికల్లో కూటమి పార్టీలకు ఎలాంటి బలం లేకపోయినా.. చంద్రబాబు గారు అధికార అహంకారాన్ని చూపి, పోలీసు యంత్రాంగాన్ని దుర్వినియోగం చేసినా..కేసులు పెట్టినా, ఆస్తులు ధ్వంసం చేస్తామని, బంధువుల ఉద్యోగాలు తీసేస్తామని..జీవనోపాధి దెబ్బతీస్తామని భయపెట్టినా, ఎన్ని ప్రలోభాలు పెట్టినా వాటన్నింటినీ బేఖాతరు చేస్తూ మన పార్టీ ఎంపీటీసీలు, జడ్పీటీసీలు ధైర్యంగా నిలబడి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించుకున్నారు.

### స్థానిక సంస్థల ఉపఎన్నికలపై వైఎస్ జగన్ ట్వీట్

విలువలకు, విశ్వసనీయతకు పట్టం కడుతూ ప్రజాస్వామ్య స్ఫూర్తిని నిలబెట్టిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, నాయకులను చూసి గర్వపడుతున్నాను. క్లిష్ట సమయంలో వీరు చూపించిన ధైర్యం పార్టీకి మరింత ఉత్తేజాన్ని ఇచ్చింది. ఈ ఎన్నికలను సమన్వయ పరుస్తూ గెలుపునకు బాటలు వేసిన వివిధ నియోజకవర్గాల ఇన్‌ఛార్జిలు, జిల్లా అధ్యక్షులు, రీజినల్ కో-ఆర్డినేటర్లు మరియు పార్టీ కేంద్ర కార్యాలయ సిబ్బంది అందర్నీ అభినందిస్తున్నాను. పార్టీకి అప్పుడూ, ఇప్పుడూ, ఎల్లప్పుడూ వెన్నుముకలా నిలుస్తున్న కార్యకర్తలకు నా హ్యాట్సాఫ్' అని వైఎస్ జగన్ ట్వీట్ చేశారు.

## బ్రిటీష్ వాళ్లు ఒక్క ఇంగ్లీష్ ని మాత్రమే వదిలేసి...
## అంతా తీసుకుపోయారు



దేశ విద్యారంగంలో గొప్ప ముందడుగు అని చెప్పారు. 1991లో తీసుకొచ్చిన సంస్కరణలతో భారత్ అభివృద్ధి బాట పట్టిందని చంద్రబాబు అన్నారు. అదే సమయంలో చైనా ఆర్థిక సంస్కరణలు చేపట్టిందని... ఆ తర్వాత ప్రపంచంలోనే రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిందని చెప్పారు. బ్రిటీష్ వాళ్లు ఒక్క ఇంగ్లీష్ ను మాత్రమే మనకు వదిలేసి... మన దేశం నుంచి అంతా తీసుకుపోయారని అన్నారు. 1990లలో కమ్యూనికేషన్ రంగంలో బీఎస్ఎన్ఎల్, వీఎస్ఎన్ఎల్ మాత్రమే ఉండేవని... ఆర్థిక సంస్కరణల తర్వాత ప్రైవేట్ సంస్థల ఎంట్రీ ఇవ్వడం ఒక గేమ్ ఛేంజర్ అని చెప్పారు. మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ ను కలుస్తానని చెప్పినప్పుడు రాజకీయ నాయకులతో తనకు సంబంధం లేదని ఆయన చెప్పారని... ఆ తర్వాత ఆయనను ఒప్పించి అపాయింట్ మెంట్ తీసుకున్నానని, 45 నిమిషాలు మాట్లాడానని తెలిపారు. హైదరాబాద్ లో మైక్రోసాఫ్ట్ కంపెనీ పెట్టాలని కోరానని చెప్పారు. ఇప్పుడు అదే మైక్రోసాఫ్ట్ కు తెలుగు వ్యక్తి సత్య నాదెళ్ల సీఈవోగా ఉన్నారని కొనియాడారు. మన దేశానికి ఉన్న గొప్ప వరం జనాభా అని చంద్రబాబు చెప్పారు. చాలా దేశాలు జనాభా తగ్గుదల సమస్యను ఎదుర్కొంటున్నాయని... మన దేశానికి మరో 40 ఏళ్ల వరకు ఆ సమస్య లేదని అన్నారు. అందరం కలిసి కృషి చేస్తే త్వరలోనే భారత్ అగ్రస్థానానికి చేరుకుంటుందని చెప్పారు.

# పక్షుల సేవలో రైతు ఆనందం



పెదకాకాని ( జనం రిపోర్టర్ ): మానవ సేవ కన్నా జీవకారుణ్య సేవమేలను కున్నాడో ఏమో...! గత ఏడేళ్లుగా నిత్యం పక్షులకు ఆహారం అందించడం అలవాటుగా చేసుకున్నాడు పెదకాకానికి చెందిన రైతు వుయ్యూరు జగన్మోహన్ రావు కొన్నేళ్ల నుంచి పక్షులకు నిత్యం తన పొలం వద్ద రకరకాల ఆహార పదార్థాలు తీసుకువెళ్లి వాటికి అందిస్తున్నాడు. ఆ నోరులేని పక్షుల సేవలో తరిస్తున్న రైతు జగన్మోహన్ రావు చేస్తున్న సేవా దృక్పథాన్ని తోటి రైతులు పొలంలో పనిచేసే కూలీలు చూసి మెచ్చుకుంటున్నారు స్వార్థం నిండిన ఈ లోకంలో సాటి మనుషుల కన్నా ఈ నోరులేని పక్షులే నయమని నమ్మి ఇలా పక్షుల సేవలో కాలం గడుపుతున్నాను అంటున్నాడు జగన్మోహనరావు. మరి ఈ రైతును ఆదర్శంగా తీసుకుంటే పశుపక్షాదులు ప్రకృతిలో మరింతగా విస్తరించే అవకాశం ఉంది

## కళ్యాణ లక్ష్మి,షాది ముబారక్ మరియు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



స్టేట్ బ్యూరో, ( జనం రిపోర్టర్ ) : హైదరాబాద్, మార్చి 28 :షాద్ నగర్ ఫరూఖ్ నగర్ ఎంపీడీఓ కార్యాలయం సమావేశం మందిరంలో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి,ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ సమావేశ మందిరంలో కొందుర్గ్ ,జిల్లెడ్ – చౌదరి గూడెం,కొత్తూర్, కేశంపేట్,నందిగామ మండలానికి సంబందించిన 218 మంది కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు 2కోట్ల 18 లక్షల 5288 రూపాయల విలువ గల చెక్కులను అలాగే ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో 65 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మజురైన 24 లక్షల 5 వేలరూపాయల విలువగల చెక్కులను అందించారు.అనంతరం ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ... కల్యాణ లక్ష్మి దరఖాస్తు లను పెండింగ్ లో ఉంచకుండా వెంటవెంటనే పరిశీలించి త్వరితగతిన దరఖాస్తుదారులకు ప్రభుత్వ ఆర్థిక సహాయం అందే విధంగా చూడాలని అధికారులకు సూచించారు. సంక్షేమ పథకాల అమలులో ఎలాంటి అవినీతికి ఆస్కారం లేకుండా దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు నేరుగా ఆర్థిక సహాయం చేరే విధంగా అత్యంత పారదర్శకంగా అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, మండల నాయకులు, లబ్ధిదారులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నిరసన వ్యక్తం చేస్తున్న ముస్లిం సోదరులు...



జనం రిపోర్టర్ – బాపట్ల జిల్లా:-వక్ఫ్ బోర్డు కమిటీలో అన్య మతస్తుల నియామకంపై నిరసన..వక్ఫ్ బోర్డు లో అన్య మతస్తులను నియమించడాన్ని పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని అంజుమన్ కమిటీ అధ్యక్షులు అబ్దుల్ రహీం జానీ అన్నారు. ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు జనరల్ సెక్రెటరీ మౌలానా ఫజలూర్ రహీం, జమైతుల్ ఉలేమా హింద్, దేవ బంద్ సంస్థ చైర్మన్ అర్షద్ మదిని ఇచ్చిన పిలుపుమేరకు శుక్రవారం ముస్లిం సోదరులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షులు అబ్దుల్ రహీమ్ జానీ మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం సిద్ధించి 76 సంవత్సరాల పైబడినప్పటికీ ఎన్నడూ లేని విధంగా కేంద్ర ప్రభుత్వం ముస్లింల కు అన్యాయం చేసేందుకు కుట్ర పన్నుతుందన్నారు. ముస్లింల వక్ఫ్ బోర్డు ఆస్తులను ముస్లింలకు దక్కకుండా ఉండేందుకు అన్యమతస్తులను కమిటీలో సభ్యులుగా చేర్చడానికి వ్యతిరేకిస్తున్నామన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ముస్లింలను లక్ష్యంగా చేసుకొని వారి హక్కులను కాలరాయటమే పనిగా పెట్టుకుందన్నారు. దేశంలో అనేక ప్రధాన సమస్యలు ఉన్నప్పటికీ వాటిని తుంగలో తొక్కి కుల రాజకీయాలకు పాల్పడుతుందన్నారు. ముస్లిం సోదరుల ప్రమేయం లేకుండా ఆర్టికల్ 370 , త్రిబుల్ తలాక్ చట్టాన్ని బీజేపీ ప్రభుత్వం అమలుచేసిందని విమర్శించారు. ఇప్పుడు కొత్తగా వక్ఫ్ బోర్డు పై భారతీయ జనతా పార్టీ కన్ను పడిందన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ఇలాంటి కుల రాజకీయాలకు స్వస్తి పలికి భారతదేశ అభివృద్ధికి పాటుపడాలని హితవు పలికారు. బిజెపి అమలు చేస్తున్న నల్ల చట్టాలకు వ్యతిరేకంగా పట్టణంలోని అన్ని మసీదులలో ముస్లిం సోదరులు నల్ల బ్యాడ్జీలు ధరించి ప్రార్థనలు చేశారన్నారు.ఈ కార్యక్రమంలో బాపట్ల అంజుమన్ కమిటీ సెక్రటరీ అబ్దుల్ కరీం, ఉపాధ్యక్షులు షేక్ బాజీ ,జాయింట్ సెక్రెటరీ మహమ్మద్ రఫీ,ట్రెజరర్ మీరా సాహెబ్, సభ్యులు ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# రైతు సేవా కేంద్రంలో భూసార పరీక్ష



నార్ప ల ( జనం రిపోర్టర్ ): ఈరోజు నాయనపల్లి రైతు సేవ కేంద్రంలో భూసార పరీక్షా ఫలితాలు వాటి మీద రైతులకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి జిల్లా భూసార పరీక్షల కేంద్రము వ్యవసాయ అధికారి శ్రీనాథ్ రెడ్డి హాజరు కావడం జరిగినది.భూసార పరీక్షల వల్ల రైతులకు ఏ విధంగా ఉపయోగపడుతుంది అని ఈ కార్యక్రమంలో వివరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి మాట్లాడుతూ, వ్యవసాయ పంటలు సాగు చేసే ప్రతి రైతు తప్పనిసరిగా సీజన్ ఆరంభంలో మట్టి పరీక్షలు చేసుకొనవలెను. రైతు సేవా కేంద్రాల ద్వారా మట్టి నమూనాలను సేకరించి పరీక్ష చేయించుకొని వాటి ఫలితాల ఆధారంగా పంటల సాగును మరియు ఎరువుల వాడకాన్ని చేసుకుంటే పెట్టుబడి తగ్గి నాణ్యమైన దిగుబడిని పొందవచ్చును.మట్టి పరీక్షల ఫలితాల ఆధారంగా నార్పల మండలంలో ఎక్కువ శాతం



సేంద్రియ కర్బనము లోపం ఉండడం గమనించినది.ఈ సేంద్రియ కర్బనము లోపము నివారించుకోవాలంటే ప్రతి రైతు సాగు చేసే ముందు సేంద్రియ ఎరువును ఎరువును తగిన మోతాదులో నేలకు అందజేయవలెను. 2024- 25 సంవత్సరానికి సంబంధించి మండల వ్యాప్తంగా 660 మంది రైతుల మట్టి నమూనాలను సేకరించి మట్టి నమూనాలను పరీక్ష చేసి వాటి ఫలితాలను వారికి అందజేయడం జరుగుతుంది.ఈరోజు నాయన పల్లి గ్రామానికి సంబంధించి 30 మంది రైతుల మట్టి నమూనాల ఫలితాలను ఈ కార్యక్రమం ద్వారా రైతులకు అందజేయడం జరిగినది.అలాగే ప్రతి సంవత్సరము సీజన్ ఆరంభంలో రైతులు మట్టి పరీక్ష చేసుకోవాలని చెప్పడం జరిగినది.ఈ కార్యక్రమంలో స్థానిక మండల వ్యవసాయ అధికారి సి చెన్న వీరస్వామి , వ్యవసాయ విస్తరణ అధికారి, రాము, నాయన పల్లి రైతు సేవా కేంద్రము గ్రామ వ్యవసాయాధికారి, సరస్వతి మరియు గ్రామ రైతులు పాల్గొనడం జరిగినది.

# : భూముల వేలం...రచ్చేంటీ...




స్టేట్ బ్యూరో, ( జనం రిపోర్టర్ ) : హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీకి చెందిన విద్యార్థులు కొద్దిరోజులుగా ఆందోళన చేస్తున్నారు. కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమి వేలాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. యూనివర్శిటీకి చెందిన భూములను వేలం వేయటమేంటని ప్రశ్నిస్తున్నారు. ఈ భూమి యూనివర్శిటీకి చెందినదనిఇక్కడ జీవ వైవిధ్యాన్ని దెబ్బతీసేలా ప్రభుత్వ చర్యలున్నాయని ఆరోపిస్తున్నారు.ఓవైపు విద్యార్థుల ఆందోళన చేస్తుండగా మరోవైపుప్రభుత్వ స్పందన మరోలా ఉంది. ఆ భూములతో యూనివర్శిటీకి సంబంధం లేదని స్పష్టం చేస్తోంది. ఆ 400 ఎకరాల భూమి రాష్ట్ర ప్రభుత్వానికి చెందినదే అని చెబుతోంది. ఓపెన్ ఆక్షన్ ద్వారా పెట్టుబడుల కోసంఅంతర్జాతీయ సంస్థలకు ఇవ్వాలని నిర్ణయించామని అంటోంది. అసలు హెచ్ సీయూ భూముల వివాదమేంటి..? విద్యార్థుల ఆందోళనకు కారణాలేంటి..? వంటి వాటిపై అంశాలకు సంబంధించిన ముఖ్యమైన విషయాలు

### ఇక్కడ తెలుసుకోండి

### భూముల వివాదం - ముఖ్యమైన విషయాలు:

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ పరిధిలో(కంచ గచ్చిబౌలి) 400 ఎకరాల భూమిని టీజీఐఐసీ ద్వారా 400 ఎకరాలను వేలం వేసేందుకు తెలంగాణ సర్కార్ నిర్ణయించింది. ఇప్పటికే బిడ్డింగ్స్ కూడా దాఖలయ్యాయి.400 ఎకరాల భూముల వేలాన్ని యూనివర్శిటీ విద్యార్థులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఆ భూములపై రాష్ట్ర ప్రభుత్వానికి అధికారం లేదని%"% ఆ 400 ఎకరాలు యూనివర్శిటీకి చెందినవి చెబుతున్నారు.ప్రభుత్వ నిర్ణయంతో యూనివర్శిటీ ప్రాంతంలో జీవ వైవిధ్యాన్ని కోల్పోయే పరిస్థితి ఉంటుందని విద్యార్థులు ఆరోపిస్తున్నారు. ఈ భూమి మొదట విశ్వవిద్యాలయానికి చెందినదని అని చెబుతున్నారు. వేలం నిలిపివేయాలని విద్యార్థులతో పాటు విశ్వవిద్యాలయ బోధనేతర సిబ్బంది కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీకి కూడా లేఖ రాశారు.విశ్వవిద్యాలయం యొక్క విలువైన వనరులను దోచుకునేలా భూములను వేలం వేస్తున్నారు హెచ్ సీయూ విద్యార్థి జేఏసీ ఆరోపిస్తోంది. వీరికి పలువురు ప్రకృతి ప్రేమికులు కూడా మద్దతునిస్తున్నారు. అటవీ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తే నగరానికి సమీపంలో కొలువైన జీవవైవిధ్యం అంతరించిపోయే ప్రమాదం ఉందని అంటున్నారు.హెచ్‌సీయూ భూముల చరిత్ర చూస్తే%"% ఈ యూనివర్శిటీని 1974లో ఏర్పాటు చేశారు. ఆ సమయంలో 2,300 ఎకరాల భూమిని కేటాయించారు. పలు విభాగాలకు కేటాయింపులు చేయగా.. ప్రస్తుతం 1800 ఎకరాల వరకు భూమి ఉందని లెక్కలు చెబుతున్నాయి. అయితే తెలంగాణ ప్రభుత్వం, యూనివర్శిటీ మధ్య ఉన్న భూవివాదానికి కంచ గచ్చిబౌలిలోని అటవీ భూమి కేంద్రంగా ఉంది. నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం(2003)లో 400 ఎకరాల భూమిని క్రీడా సౌకర్యాల అభివృద్ధి పేరిట ఐఎంజీ అకాడమీస్ భారత ప్రైవేట్ లిమిటెడ్‌కు కేటాయించింది. ఐఎంజీ ఆ ప్రాజెక్టును ప్రారంభించలేదు. నిబంధనల ఉల్లంఘన జరిగినట్లు తేలటంతో. 2006లో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి కేటాయింపును రద్దు చేసింది.ఇదే విషయంపై ఐఎంజీ హైకోర్టును ఆశ్రయించింది. దీనిపై విచారణ జరగా ప్రభుత్వ నిర్ణయాన్ని సమర్థిస్తూ తీర్పు ఇచ్చింది. ఈ తీర్పును సవాల్ చేస్తూ సుప్రీంకోర్టును కూడా ఐఎంజీ ఆశ్రయించింది. అక్కడ కూడా వారిపిటిషన్‌ను కొట్టివేసింది.శేరిలింగంపల్లి డిప్యూటీ కలెక్టర్, తహసీల్దార్‌లు రెవెన్యూ రికార్డుల ఆధారంగా ఈ 400 ఎకరాలను ప్రభుత్వ భూమిగా ధ్రువీకరించారు. ఈ భూమికి అటవీ శాఖకు ఏ సంబంధం లేదని ప్రభుత్వం ప్రకటన కూడా విడుదల చేసింది. ఈ భూమిని ఇటీవలే టీజీఐఐసీకి కేటాయిస్తూ ఉత్తర్వులు కూడా ఇచ్చింది.ఈ భూమిని వేలానికి కూడా ఇటీవలే ప్రకటన జారీ కాగా.. బిడ్డింగ్స్ దాఖలయ్యాయి.భూముల వేలాన్ని ఖండిస్తున్న విద్యార్థులుఆందోళన చేస్తున్నారు. అయితే ఈ ఆందోళనల నేపథ్యంలో తాజాగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో స్పందించారు. “25 ఏండ్ల క్రితం బిల్లీరావుకు(ఐఎంజీ) గచ్చిబౌలిలో భూమిని కేటాయించారు. ఆ భూమితో సెంట్రల్ యూనివర్సిటీకి ఎలాంటి సంబంధం లేదు. ఇప్పటి వరకు బిల్లీరావు నుంచి భూమిని వెనక్కు తీసుకోలేదు. ఓపెన్ ఆక్షన్ ద్వారా పెట్టుబడుల కోసం అంతర్జాతీయ సంస్థలకు ఇవ్వాలని ముందుకు వస్తే.. అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారు. అంతర్జాతీయ స్థాయిలో పెట్టుబడులకు తీసుకొచ్చేందుకు అక్కడ విస్తరణ చేయాలనుకుంటున్నాం” అని చెప్పారు.రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్ బాబు కూడా ఇదే విషయంపై స్పందించారు. టీజీఐఐసీ అభివృద్ధి చేస్తున్న 400 ఎకరాల భూమిలో బఫెలో లేక్, పికాక్ లేక్ వంటి ప్రకృతి ప్రదేశాలు లేవు. యూనివర్సిటీ భూములనుతీసుకోవటం లేదని చెప్పారు. విశ్వవిద్యాలయంలోని రెండు సరస్సులతో పాటు అక్కడి ప్రకృతిని కూడా రక్షిస్తామని చెప్పారు.విద్యార్థుల ఆందోళనకు భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) మద్దతు తెలిపింది. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన పలువురు విద్యార్థి సంఘాల నాయకులు.. మంగళవారం కేటీఆర్ ను కలిశారు. తమ ఉద్యమానికి మద్దతు అందించాలని విజ్ఞప్తి చేశారు. యూనివర్సిటీ కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్న నేపథ్యంలో. ఈ అంశాన్ని కేంద్రం దృష్టికి తీసుకెళ్లేందుకు కూడా మద్దతు అందిస్తామని కేటీఆర్ హామీ ఇచ్చారు. ఈ భూములను వాణిజ్య అవసరాలకు వినియోగిస్తే అక్కడి వైవిధ్యమైన జీవవైవిధ్యం మరియు వృక్షజాలం నశించి పర్యావరణ సమతుల్యత దెబ్బతింటుందని ఆందోళన వ్యక్తం చేశారు.

## మాగనూరు ఘటనకు మూల కారణం మాజీ ఎమ్మెల్యేనే ..

### గత ప్రభుత్వ హాయంలో ఫుడ్ పాయిజనింగ్ జరిగినా వంట ఏజెన్సీని రద్దు చేయలేదు

### గత ప్రభుత్వ హయాంలో అభివృద్ధి కాగితాలకే పరిమితం


### కాంగ్రెస్ పాలనలో పట్టాలెక్కిస్తున్నామన్న నేతలు



వనపర్తి జిల్లా ప్రతినిధి ( జనం రిపోర్టర్ ) : మాగనూర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఫుడ్ పాయిజనింగ్ ఘటనపై ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి పై మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి విమర్శలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని మక్తల్ నియోజవర్గ కాంగ్రెస్ నాయకులు స్పష్టం చేశారు. శుక్రవారం కాంగ్రెస్ కార్యాలయంలో జరిగిన ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ.. మాగనూర్ ఫుడ్ పాయిజన్ ఘటనకు మూల కారణం మాజీ ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అని, గత ప్రభుత్వ హయాంలోనే ఫుడ్ పాయిజనింగ్ జరిగినా అప్పుడే వంట కాంట్రాక్ట్ వ్యక్తులపై చర్యలు తీసుకోలేదని, యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో అప్పుడే సదరు కాంట్రాక్టర్ ను తొలగించాలని నిరసన తెలిపినట్టు కాంగ్రెస్ నేతలు తెలిపారు. అప్పుడే చర్యలు తీసుకుని ఉంటే మరోసారి ఫుడ్ పాయిజనింగ్ పునరావృతం అయ్యేది కాదని అన్నారు.ఫుడ్ పాయిజన్ ఘటనపై ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఆగమేఘాల మీద స్పందించి విద్యార్థులను ఆసుపత్రికి తరలించి సరైన చికిత్స అందించారని, ఈ ఘటనను రాజకీయం చేయడం మానుకోవాలని సూచించారు. ఇక అభివృద్ధి విషయానికి వస్తే గత 20 ఏళ్ల కాలంలో ఎలాంటి అభివృద్ధి జరగనందునే... స్థానికుడైన వాకిటి శ్రీహరిని ప్రజలు ఎమ్మెల్యేగా పట్టం కట్టారని అన్నారు. గతంలో అభివృద్ధి కేవలం కాగితాలకే పరిమితమైందని, వారి హయాంలో ఎందుకు సంగంబండ బండరాయి పగలగొట్టలేదని, వంద పడకల ఆసుపత్రి ఎందుకు నిర్మించలేదని, మక్తల్ లో కోర్టు ఎందుకు ప్రారంభం కాలేకపోయిందని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కాగితాలకే పరిమితమైన అభివృద్ధిని తాము పట్టాలెక్కిస్తున్నామని, గత ప్రభుత్వంలో చేసినట్టుగా కేవలం శంకుస్థాపనకే పరిమితం కాబోమని, అన్నిటినీ పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని స్పష్టం చేశారు. గత 20 ఏళ్లుగా వారికి నర్వలో జూనియర్ కాలేజ్ ప్రారంభించాలని ఎందుకు అనిపించలేదని, తాము అధికారంలోకి వచ్చిన తర్వాత నర్వ జూనియర్ కాలేజీ అనుమతులు వచ్చి త్వరలో ప్రారంభం కానుందాని తెలిపారు. డయాలసిస్ సెంటర్ సైతం రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో అందుబాటులోకి వచ్చినా.. మక్తల్ లో మాత్రం ఏర్పాటు కాలేదని, కాంగ్రెస్ పాలనలోనే మక్తల్ లో డయాలసిస్ సెంటర్ ను ప్రారంభించుకున్నామని, ఆర్ఓ ప్లాంట్ ఏర్పాటులో జాప్యం జరిగిందని కేవలం 15 రోజుల్లో అన్ని పూర్తి చేసి డయాలసిస్ సెంటర్ సేవలను మక్తల్ ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని భరోసా ఇచ్చారు. ఇక మాగనూరు మండలం అచ్చంపేట, కృష్ణ మండలం గురజాల్ ఇలాంటి ఎన్నో గ్రామాలకు గత 20 ఏళ్లలో కనీసం బీటీ రోడ్లు వేయలేకపోయారని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆయా గ్రామాలకు బీటీ రోడ్లు అనుమతులు వచ్చి వారికి రవాణా సౌకర్యం సాలభ్యం గా మారుతోందని అన్నారు. ప్రపంచ ప్రసిద్ధి చెందిన నిలువురాళ్లకు యునెస్కో గుర్తింపు దిశగా మంత్రి జూపల్లిని తీసుకువచ్చి ఈ ప్రాంత అభివృద్ధి కోసం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి చర్యలు చేపడుతున్నారని ప్రశంసించారు. త్వరలోనే అన్ని మండలాలకు సబ్ స్టేషన్లు మంజూరు కానున్నాయని, ఎంతో కాలం నుంచి పెండింగ్లో ఉన్న నారాయణపేటకు రహదారి పనులు సైతం త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు. కేవలం పద్నాలుగు నెలల్లోనే మూడు కోట్లకు పైగా సీఎం రిలీఫ్ ఫండ్ అందించిన ఏకైక ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అని, ఇంత తక్కువ కాలంలో గతంలో ఏ మేరకు నిధులు ఇచ్చారో చెప్పాలని డిమాండ్ చేశారు. అభివృద్ధి విషయంలో సహకరించాలని, కేవలం ఎన్నికలు వచ్చినప్పుడు మాత్రమే రాజకీయాలు చేయాలని, మక్తల్ ప్రాంత అభివృద్ధి కోసం ఎవరు సలహాలు సూచనలు ఇచ్చినా వాటిని ఎమ్మెల్యే స్వీకరిస్తారని తెలిపారు. ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి చేపడుతున్న అభివృద్ధి పనులపై ఎవరైనా అవాకులు చవాకులు పేలితే ఎట్టి పరిస్థితుల్లోనూ ఊరుకునే ప్రసక్తి లేదని తేల్చి చెప్పారు. కార్యక్రమంలో నాయకులు కట్టా సురేష్ గుప్తా, మండల అధ్యక్షులు గణేష్ కుమార్, టౌన్ ప్రెసిడెంట్ బోయ రవికుమార్, చంద్రకాంత్ గౌడ్, ఆనంద్ గౌడ్, గొల్లపల్లి నారాయణ, శివరాం రెడ్డి, మార్కెట్ డైరెక్టర్లు శ్రీనివాసులు, ఫయాజ్, నాయకులు వల్లంపల్లి లక్ష్మణ్, చిన్న నర్సిములు, మందుల నరేందర్, వాకిటి శ్యామ్, రవికుమార్, అశోక్ గౌడ్, శేఖర్ , బహదూర్, రాములు,ఆనంద్, రాము ,రత్న కుమార్, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## నార్పల పోలీస్ స్టేషన్ లో ముగిసిన ద్విచక్ర వాహనాల వేలం

### వేలం ద్వారా ప్రభుత్వానికి 62,658/- రూపాయల ఆదాయం - ఎస్సై సాగర్



నార్పల ( జనం రిపోర్టర్ ) : మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో పలు కేసుల్లో పట్టుబడిన 25 ద్విచక్ర వాహనాల వేలంపాటను ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శుక్రవారం ఎస్ఐ సాగర్, గ్రామ రెవెన్యూ అధికారి శివరామ్ నిర్వహించారు. ఈ వేలం పాట పాడటానికి వచ్చిన వారు 500 రూపాయలు డిపాజిట్ చెల్లించి వేలం పాట పాడటం గమనార్హం. పోలీస్ సిబ్బంది వేలం పాట పాడేకి వచ్చినవారికి టోకెన్ పద్ధతి ప్రకారం నమోదు చేసిన తరువాత వేలంపాట ఎస్సై, వీఆర్వో ప్రారంభించడం విశేషం. మొత్తం 25 ద్విచక్ర వాహనాలకు 62,658/- రూపాయలు ( జిఎస్టీ తో కలిపి) వేలంపాట ద్వారా ప్రభుత్వానికి ఆదాయం



సమకూరిందని ఎస్సై సాగర్ తెలిపారు. ఈ వేలం పాట కార్యక్రమంలో వీఆర్వో శివరాం, జందార్ జాఫర్, పోలీసులు అమర్, రేరాజు, సాకే హరి, పోలీస్ సిబ్బంది, వేలంపాట వాడే ఔత్సాహికులు, తదితరులు పాల్గొన్నారు.

## : ,,ఈద్ ముబారక్”

## ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు

## ముస్లిం సోదరులకు రంజాన్ ముందస్తు శుభాకాంక్షలు.



బుక్కరాయసముద్రం(జనం రిపోర్టర్) :ఎన్.ఆర్.ఐ విభాగ కో- ఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డిపవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షల సందర్భంగా మాజీ ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, ఎన్.ఆర్.ఐ. కో-ఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డి ఆధ్వర్యంలో ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు.బుక్కరాయసముద్రం మండలం రోటరీపురం దగ్గర ఉన్న ఎస్.ఆర్.ఐటి ఇంజనీరింగ్ కళాశాలలో ఇఫ్తార్ విందుకు మాజీ ఉర్దూ అకాడమీ చైర్మన్ నదీమ్, వైఎస్ఆర్సిపి ముస్లిం సోదరులు హాజరయ్యారు.ముస్లిం సంప్రదాయ ప్రకారం టోపీ పవిత్ర కండువా ధరించుకొని ముస్లిం సోదరులతో కలిసి ఆలూరు సాంబశివారెడ్డి నమాజ్ చేశారు. అనంతరం వారికి ఇఫ్తార్ విందు అందజేశారు. “ఈద్ ముబారక్” అంటూ ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. అందరి ప్రార్థనలు సఫలం కావాలని ఆకాంక్షించారు. అల్లా చల్లని ఆశీస్సులతో అందరూ బాగుండాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి ముస్లిం నాయకులు, కార్యకర్తలు, స్నేహితులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ “ఎన్ ఆర్ ఐ కో- ఆర్డినేటర్ “ కు ఘన సన్మానం



బుక్కరాయసముద్రం(జనం రిపోర్టర్) :వైసీపీ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ “ ఎన్. ఆర్ ఐ కో-ఆర్డినేటర్” గా మాజీ ప్రభుత్వ విద్యా సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డిని నియమించిన సందర్భంగా...బుకరాయసముద్రం మండలం ఎస్.ఆర్.ఐ టి ఇంజనీరింగ్ కళాశాలలో వైసీపీ ఎన్. ఆర్. ఐ. కో-ఆర్డినేటర్ ఆలూరు సాంబ శివారెడ్డికి శింగణమల నియోజకవర్గ వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు ఆయనకు పుష్పగుచ్చాలు, పూలమాలలు వేసి శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.



# నార్వల లో కొనసాగుతున్న ఈ కేవైసీ



నార్వల ( జనం రిపోర్టర్ ) : మండల వ్యాప్తంగా ఈ కేవైసీ అప్డేట్ కొనసాగుతుందని, మండలంలో మొత్తం 6354 మంది ఈ కేవైసీ చేపించుకోలేదన్న విషయం తెలిసిందే. ఈ కేవైసీ ని చౌక దుకాణపు డీలర్ దగ్గర ఈపాస్ యంత్రం ద్వారా చేపించుకోవాలని తహసీల్దార్ అరుణ కుమారి తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ కేవైసీ పెండింగ్ లేకుండా చేపించుకోవాలని, లేనియెడల ఏప్రిల్ మాసం నుంచి రేషన్ సరఫరా ఆగిపోనున్నదని తెలిపారు. ముఖ్యంగా 5 సంవత్సరముల నుంచి 12 సంవత్సరముల లోపు ఉన్న పిల్లలకు ఈపాస్ యంత్రములో వేలిముద్రలు పడకపోవడం వలన ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలతో పాటు రేషన్ సరుకులు ఎక్కడ ఆగిపోతాయో అని తల్లిదండ్రులు ఆందోళనకు గురవుతుండటం విశేషం. మార్చి 31వ తేదీ చివరి తేదీ కావడం గమనార్హం. ఈ కేవైసీ అప్డేట్ గడువును పెంచాలని రేషన్ కార్డుదారులు ప్రభుత్వాధికారులను కోరారు

# బండి అన్నను పరామర్శించిన పత్రికా మిత్రులు



హసన్ పర్తి మండలం ( జనం రిపోర్టర్ ) : హసన్ పర్తి మండల పరిధిలోని గ్రామం బైరాన్ పల్లి లో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బండి రజని కుమార్ తల్లి గారైన బండి సారమ్మ ఇటీవల మృతిచెందగా విషయాన్ని తెలుసుకుని బండి సారమ్మ స్వగ్రామమైన బైరాన్ పల్లికి వెళ్లి కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు అనంతరం ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రభ రిపోర్టర్ ఓదేలు, జనం రిపోర్టర్ పొగుల రాజ్ కుమార్, ప్రజాపక్షం రిపోర్టర్ కుమార్, తెలంగాణ గళం రిపోర్టర్ దుర్గాప్రసాద్,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సదానందం,చిన్ని బైరాన్ పల్లి కార్యదర్శి వెంకన్న గౌడ్, గ్రామ కరోబార్, కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు

# దేశ అభివృద్ధిలో యువత పాత్ర ఎంతో కీలకం అని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు..!!





వికారాబాద్ జిల్లా ప్రతినిధి : ( జనం రిపోర్టర్ ) : శుక్రవారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో జిల్లా స్థాయి యువ ఉత్సవ్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులతో కలిసి జ్యోతి ప్రజ్వలన గావించి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ యువతను ఉద్దేశించి మాట్లాడుతూ... యువత తలుచుకుంటే ఎంతటి కష్టమైన పని అయినప్పటికీ ఛేదించగలుగుతారన్నారు. యువత గొప్ప లక్ష్యాలను ఎంచుకొని ముందుకు సాగాలని కలెక్టర్ తెలిపారు. నచ్చిన రంగాల్లో యువత ప్రత్యేక సాధనతో పాల్గొని దేశ, విదేశాల్లో తమ ప్రతిభను చాటుకునే అవకాశం ఉంటుందని ఆయన తెలిపారు. క్రీడా, సాంస్కృతిక ఇతర వైవిధ్య రంగాల్లో రాణించేలా కృషి, పట్టుదలతో గ్రామస్థాయి నుండి జాతీయస్థాయి వరకు తమ ప్రతిభను కనబరచుకోవాలని కలెక్టర్ సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యువత కోసం ఎన్నో కార్యక్రమాలు తీసుకువస్తూ ప్రోత్సహిస్తుందని వాటిని అందిపుచ్చుకొని తమ జీవితాల్లో అనుకున్న గమ్యాలకు చేరే విధంగా పాటుపడాలని యువతకు సూచించారు.ఎందరో మహనీయులు దేశ ఐక్యత కోసం కృషి చేసిన వారి ఆశయాలను ఆదర్శంగా తీసుకొని దేశాభ్యున్నతికి పాటుపడాలని కలెక్టర్ సూచించారు. యువతకు ఆసక్తి ఉన్న రంగాల్లో ప్రోత్సహిస్తే మంచి ఫలితాలు సాధించవచ్చునని అధికారులకు కలెక్టర్ సూచించారు. ప్రపంచంలో మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతిక, వ్యాపార రంగాల్లో సానుకూల దృక్పథంతో ముందుకు వెళ్లాలని కలెక్టర్ సూచించారు. చెడు వ్యసనాలకు గురికాకుండా, సమాజంలో మంచి సందేశాన్ని ఇచ్చే విధంగా యువత వృద్ధి చెందాలని కలెక్టర్ ఆకాంక్షించారు. యువ ఉత్సవ్ కార్యక్రమంలో భాగంగా పాటలు, జానపద, పల్లె నృత్య, సైన్స్ ఫెయిర్, డ్రాయింగ్, కవిత్వ తదితర పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్, నెహ్రూ యువ కేంద్ర జిల్లా అధికారి ఐసయ్య, డివైఎస్ఓ హనుమంతరావు , డిఎం అండ్ హెచ్ఓ వెంకటరవణ, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ జీవరాజు, వైద్య కళాశాల ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ మల్లిఖార్జున్, రామ సుబ్బారెడ్డి, వివిధ కళాశాలల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# సత్ఫలితాలనిస్తున్న శుక్రవారం సభ తగ్గుతున్న లోప పోషణ చిన్నారుల సంఖ్య జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



కరీంనగర్, ( జనం రిపోర్టర్ ) : మహిళలు,చిన్నారుల సంపూర్ణ ఆరోగ్యం కోసం ఏర్పాటు చేసిన శుక్రవారం సభ సత్ఫలితాలను ఇస్తోందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.రామడుగు మండలం కొక్కెరకుంట అంగన్వాడి కేంద్రం ఆవరణలో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సభ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ శుక్రవారం సభ నిర్వహణపై మహిళలకు అవగాహన వచ్చిందని, తద్వారా చిన్నారులు లోప పోషణ, మహిళల్లో రక్తహీనత తగ్గుముఖం పడుతోందని అన్నారు.మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం ఆరోగ్యంగా ఉంటుందన్న ఆలోచనతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు.కొక్కెరకుంట గ్రామంలో 71 మంది చిన్నారులు ఉండగా కేవలం ఆరుగురు పిల్లలకు మాత్రమే లోప పోషణ ఉందని తెలిపారు. వారిని కూడా సాధారణ స్థితికి తెస్తామని తెలిపారు. శుక్రవారం సభ ద్వారా సాధారణ ప్రసవాల పట్ల మహిళలకు అవగాహన పెరిగిందని అన్నారు. తమ పిల్లల లోప పోషణ, ఎత్తుకు తగిన బరువు ఉండడం వంటి అంశాలను తల్లిదండ్రులు ఈ సభ ద్వారా తెలుసుకొని పిల్లలకు బలమైన ఆహారం ఇస్తున్నారని తెలిపారు.ప్రైవేటు పాఠశాలల్లో పిల్లలను చేర్పించి డబ్బు వృధా చేయకూడదని, కార్పొరేట్ కు ధీటుగా కార్యక్రమాలు నిర్వహిస్తున్న అంగన్వాడీలో పిల్లలను చేర్పించాలని సూచించారు. రానున్న విద్యా సంవత్సరంలో కొక్కెర కుంట అంగన్వాడీ నమోదును పెంచాలని తెలిపారు. గర్భిణీగా ఉన్న సమయంలో టీఫా స్కానింగ్ చాలా ముఖ్యమైనదని అన్నారు. మేనరిక వివాహాల వల్ల కలిగే అనర్థాలను తెలుసుకొని వాటికి దూరంగా ఉండాలని సూచించారు. ప్రతి మహిళ క్యాల్షియం, ఐరన్ మాత్రలను తీసుకోవాలని, అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఈ మాత్రలు అందుబాటులో ఉంటాయని అన్నారు. బీపీ, షుగర్ వ్యాధిగ్రస్తులు ప్రభుత్వ ఆసుపత్రిలో మాత్రలు ఉచితంగా తీసుకోవాలని సూచించారు. అనంతరం చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. కొక్కరకుంట అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి గర్భిణీ, బాలింతల నమోదు వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కే సబితా కుమారి, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, బీసీ సంక్షేమ అధికారి అనిల్ ప్రకాష్, సిడిపిఓ నర్సింగారాణి పాల్గొన్నారు.



# గోపన్ పేట బండలయ్య దర్గాను దర్శించుకున్న మక్తల్ ఎమ్మెల్యే దర్గాకు చద్దర్ సమర్పించిన డాక్టర్ వాకిటి శ్రీహరి





ఆత్మకూరు వనపర్తి జిల్లా ప్రతినిధి ( జనం రిపోర్టర్ ) : గోపన్ పెట్ మహబూబ్ సుభాని బండలయ్య ఉర్సు లో పాల్గొనడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి అన్నారు. శుక్రవారం ఆయన ఆత్మకూరు పర్యటనలో భాగంగా మదనపురం మండలంలోని గోపాన్ పేట గ్రామంలోని మహబూబ్ సుభాని బండలయ్య వరుసలో పాల్గొని పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దర్గాకు చద్దర్ ను సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత సంవత్సరం ఎమ్మెల్యే గెలిచిన తర్వాత మొదటిసారిగా ఈ బట్టలయ్య దర్గాలు దర్శించుకున్నానని గుర్తు చేశారు. దర్గా నిర్వాహకులు మాజీ సర్పంచి వెంకటేష్ ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికి శాల్వా పూలమాలతో సన్మానించారు.అనంతరం ఎమ్మెల్యే గారు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులతో మాట్లాడుతూ ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలను పార్టీలకు అతీతంగా ప్రజలకు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రహమతుల్లా, తులసీ రాజ్ యాదవ్, నల్గొండ శ్రీనివాస్, చెన్నయ్య సాగర్, గంగాధర్ గౌడ్,గణేష్, బషీర్ , జహంగీర్,ఖాజా తదితరులు పాల్గొన్నారు.

# నాయనపల్లిలో భూసార పరీక్ష అవగాహన సదస్సు



నార్వల ( జనం రిపోర్టర్ ) : నాయనపల్లి రైతు సేవ కేంద్రంలో శుక్రవారం భూసార పరీక్ష, వాటి వలన కలిగే ఫలితాల మీద రైతులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ అవగాహన సదస్సుకి జిల్లా భూసార పరీక్షల కేంద్రం వ్యవసాయ అధికారి శ్రీనాథ్ రెడ్డి అధ్యక్షత వహించారు. భూసార పరీక్షల వలన రైతులకు ఏ విధమైన ఉపయోగాలు ఉంటాయో రైతులందరికీ క్షుణ్ణంగా వివరించారు. ప్రతి రైతు మట్టి పరీక్షలు తప్పనిసరిగా చేసుకోవలెనులి వ్యవసాయ పంటలు సాగు చేసే ప్రతి రైతు తప్పనిసరిగా సీజన్ ప్రారంభంలో మట్టి పరీక్షలు చేసుకోవాలని, రైతు సేవా కేంద్రాల ద్వారా మట్టి నమూనాలను సేకరించి, వాటి ఫలితాల ఆధారంగా పంటల సాగును మరియు ఎరువుల వాడకాన్ని చేసుకుంటే పెట్టుబడి తగ్గి నాణ్యమైన దిగుబడిని పొందవచ్చని రైతులకు వ్యవసాయ అధికారి వివరించారు. మట్టి పరీక్షల ఫలితాల ఆధారంగా నార్వల మండలంలో ఎక్కువ శాతం సేంద్రియ కర్బన లోపం ఉందని, లోపాన్ని నివారించుకోవాలంటే ప్రతి రైతు సాగు చేసే ముందు సేంద్రియ ఎరువును తగిన మోతాదులో నేలకు అందజేయాలని సూచించారు.2024-25 సంవత్సరానికి సంబంధించి మండల వ్యాప్తంగా 660 మంది రైతుల మట్టి నమూనాల ఫలితాలను ఈ అవగాహన రైతులకు అందజేసారు. సదస్సు కార్యక్రమంలో స్థానిక మండల వ్యవసాయ అధికారి సి. చెన్న వీరస్వామి, వ్యవసాయ విస్తరణ అధికారి రాము, నాయన పల్లి రైతు సేవ కేంద్ర గ్రామ వ్యవసాయ అధికారి సరస్వతి, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# గుమ్మేపల్లి గ్రామపంచాయతీలో వీధిలైట్లు ఏర్పాటు



సింగనమల మండలం ( జనం రిపోర్టర్ ) : గుమ్మేపల్లి గ్రామపంచాయతీలోని గుమ్మేపల్లి ఏకుల నాగేపల్లి గ్రామాలలో ఉగాది పండుగ సందర్భంగా గ్రామాలలో వీధిలైట్లు సర్పంచ్ దేగల లలితమ్మ అనంతపురం తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మరియు రాష్ట్ర పంచాయతీ రాజ్ ఛాంబర్ కార్యనిర్వ కార్యదర్శి దేగల కృష్ణమూర్తి పాడైపోయిన వీధిలైట్లు స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయడమైనది ఈ సందర్భంగా గుమ్మేపల్లి గ్రామపంచాయతీ ప్రజలు సర్పంచ్ ,కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడమైనది ఈ కార్యక్రమంలో పంచాయతీ అధికారి నాగరాజు సచివాలయ వెల్ఫేర్ నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# : వన్ నేషన్-వన్ ఎలక్షన్ పై వర్క్ షాప్



హసన్ పర్తి మండలం ( జనం రిపోర్టర్ ) : ఒకే దేశం-ఒకే ఎన్నికలు పై భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ ఆధ్వర్యంలో జరిగిన వర్క్ షాప్ కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు 66వ డివిజన్ గురుమూర్తి శివకుమార్ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ ఒకే దేశం ఒకే ఎన్నిక అనేది చాలా మంచి నిర్ణయం. ఎన్నికలు ఒకేసారి నిర్వహించడం వలన ప్రభుత్వానికి ఖర్చు తగ్గుతుంది.సీఎం రేవంత్ రెడ్డి,తమిళనాడు సీఎం స్టాలిన్ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ప్రజలు నమ్మవద్దని కేవలం రాజకీయాల కోసం ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని వారు అన్నారు. ప్రతి మండల్, డివిజన్,బూత్ స్థాయిలో ప్రచారం విస్తృతంగా చేసి సోషల్ మీడియా ద్వారా ప్రజలకు ఈ ఎన్నికల ఉపయోగాలను వివరించవలసిందిగా వారు కోరారు.ఈ కార్యక్రమంలో రైల్వే బోర్డు మెంబర్ దాసరి రాజు, తాళ్ల శ్యామ్, హసన్పర్తి మండల అధ్యక్షులు మారం తిరుపతి, డివిజన్ ప్రధాన కార్యదర్శి మట్టెడ సుమన్, మాజీ మండల అధ్యక్షులు గుగ్రాల చంద్రమౌళి, బొల్లం రంజిత్, కో కన్వీనర్ రామిశెట్టి అశోక్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్నజలలాపురంలో గడ్డివాము దగ్ధం రెండు లక్షల ఆస్తి నష్టం



సింగనమల మండలం ( జనం రిపోర్టర్ ) : చిన్న జలాలపురం చెందిన మంగళ వెంకటేశ్వర్లకు చెందిన గడ్డివాము మధ్యాహ్నం దగ్ధమైంది గడ్డివాము దగ్ధం కావడం వల్ల రైతుకు దాదాపు రెండు లక్షల రూపాయలు ఆస్తినష్టం కలిగినట్లు రైతు వెంకటేశ్వర్లు బోరున విలపించారు గడ్డివాము దగ్ధమైతున్న సందర్భంలో సింగనమల గౌరవ శాసనసభ్యురాలు బండారు శ్రావణ శ్రీ కి విషయం తెలియజేయగా వెంటనే స్పందించిన శాసనసభ్యురాలు ఫైర్ ఇంజన్ సిబ్బందిని హుటాహుటిన చిన్న జలాపురనికి వెళ్లవలసిందిగా ఆదేశాలు జారీ చేయడమైనది ఫైర్ ఇంజన్ సిబ్బంది వచ్చేలోపు దాదాపు కాలి బూడిదైనది వెంటనే స్పందించిన గౌరవ శాసన సభ్యురాలికి అక్కడున్న రైతులు మరియు బాధిత రైతు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడమైనది

# ఎన్ సి సి విద్యార్థులు స్వచ్ఛతాహి సేవా కార్యక్రమం



రేపల్లె, ( జనం రిపోర్టర్ ) : స్థానిక శ్రీ ఏ బి ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, రేపల్లె ఎన్ సీ సీ యూనిట్ఆ ధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ వైద్యశాల ఆవరణలో గల రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకు పరిసరాలను ఎన్ సీ సీ విద్యార్థులు శుక్రవారం శుభ్రపరిచారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ వసంతం వీర రాఘవయ్య పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ స్వచ్ఛత హీ సేవా అంటూ విద్యార్థి దశలో ఇలాంటి సేవా కార్యక్రమాలలో పాల్గొనటం చాలా మంచి విషయమని, విద్యార్థులను రేపల్లె అభినందించారు. - ఈ ఏడాది కార్యక్రమంలో ఎన్ సీ సీ కేర్ టేకర్ కె బాల గురవయ్య, సీనియర్ ఎన్ సీ సీ సార్జంటు కె రామ శేఖర్, రెడ్ క్రాస్ సిబ్బంది మరియు ఎన్ సీ సీ క్యాడట్లు పాల్గొన్నారు...

# మద్యం షాపును నివాసాల మధ్య ఏర్పాటు చేయరాదు

రేపల్లె ( జనం రిపోర్టర్ ) : .. పేటేరు ప్రజలు నివాసాలు ఉండే చోట మద్యంషాపు వద్దని స్థానిక ప్రజలు ఆందోళన... మద్దతుగా పాల్గొన్న సిపిఎం, ఎమ్మార్పీఎస్,సిపిఐ నాయకులు,స్థానిక ప్రజలు..మద్యం షాప్ ఆపివేయాలని అంటూ షాపు ముందు ధర్నా చేపట్టిన స్థానిక ప్రజలు ధర్నా నిర్వహించటం జరిగింది..ఈ సందర్భంగా ధర్నాలో సిపిఎం రేపల్లె పట్టణ కార్యదర్శి సిహెచ్.మణిలాల్, ప్రజలు వ్యతిరేకిస్తున్న చోట మద్యం షాపు ఏర్పాటు చేయవద్దు అని డిమాండ్ చేశారు,ఎమ్మార్పీఎస్ నాయకులు భాస్కర్,కిషోర్,భిక్షాలు,నాగేశ్వరరావు,సిపిఐ పార్టీ నాయకులు జి.బాలాజీ, పి. నాగాంజనేయులు తదితరులు మాట్లాడుతూ నూతనంగా కల్లుగీత కార్మికుల పేరుతో అనుమతి తెచ్చుకున్న మద్యం షాపుల యజమానులు ప్రజల నివాసాలు ఉండే చోట మద్యం షాపులు ఏర్పాటు చేయాలని ఆలోచన విరమించుకోవాలని,నిబంధనలను ఎలా ఉన్నప్పటికీ ప్రజలు వ్యతిరేకిస్తే అధికార యంత్రాంగం,మరియు ప్రజాప్రతినిధులు జోక్యం చేసుకొని మరోచోటకి మద్యం షాపులు మార్పు చేయాలని డిమాండ్ చేశారు,మద్యం షాప్ వ్యతిరేకంగా జరుగుతున్న ఆందోళనలో భాగంగా షాపును ఇక్కడ ప్రజల నివాసాల నుండి మరోచోటికి తరలించే వరకు జరిగే ఆందోళనల కార్యక్రమాల్లో సిపిఎం పార్టీగా మద్దతుగా పాల్గొంటామని తెలిపారు. ఆందోళనలో పాల్గొన్న నాయకులు ఫోన్ ద్వారా ఎక్సైజ్ సిఐ మరియు షాప్ యజమానితో చర్చించిన నేపథ్యంలో సాయంత్రం లోపు షాపుని ఇక్కడి నుండి మరోచోటకు మార్చడానికి చూస్తామని సానుకూలంగా స్పందించారు,మరో పక్కన షాపును మరో చోటకి తరలించకపోతే రేపటి నుండి నిరాహార దీక్షలు చేపడతామని స్థానిక మహిళలు తెలిపారు,ఈ నిరసన కార్యక్రమాలో కార్యక్రమంలో పేటేరు కొత్తపేట,చందోలు గూడెం నివాస ప్రాంతాల ప్రజలు,మహిళలు పాల్గొన్నారు....

# సిఎంఆర్ఎఫ్ పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి చేవెళ్ల ఎమ్మెల్యే కాలేయాదయ్య..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి : నవాబుపేట్ ( జనం రిపోర్టర్ ) : నవాబ్ పేట్ మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో శుక్రవారంమండలానికి చెందిన లబ్ధిదారులకు మంజూరైన .11,64,000/- (రూపాయలు పదకొండులక్షల అరవైనాలుగువేలు) విలువ గల 30 చీఫ్ మినిస్టర్ రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన చేవెళ్ల స్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్యఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రజాప్రభుత్వం అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలను అందించేందుకు కృషి చేస్తుందన్నారు. లక్షలు ఖర్చు చేసి కార్పొరేట్ ఆసుపత్రిలో చికిత్స చేయించుకోలేని వారికి సీఎంఆర్ఎఫ్ పథకం కొండంత అండగా ఉంటుందని తెలియజేశారు. పేదలకు సీఎంఆర్ పథకం వరం లాంటిదని, సీఎంఆర్ఎఫ్ పథకాన్ని అర్హులైన పేదలు ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పి ఎస్ సి ఎస్ చైర్మన్ పోలీస్ రాంరెడ్డి, నవాబుపేట్ మండలం మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, కందాడ నరసింహారెడ్డి, చిట్టెపు రాజశేఖర్ రెడ్డి, మహమ్మద్ ఖదీర్, చాకలి లింగం, తలారి కుమార్, కౌకుంట్ల వెంకటేశం, ముబారక్పూర్ రాములు, మండల సీనియర్ నాయకుడు కందాడ నాగిరెడ్డి, వివిధ గ్రామాల ప్రజలుప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ రాజీవ్ యువ వికాస పథకం గడువు పెంచాలి రేణు కుంట్ల దుర్గాప్రసాద్ మాదిగ



హసన్ పర్తి మండలం ( జనం రిపోర్టర్ ) : 65 డివిజన్ ఎల్లాపూర్ తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రాజీవ్ యువ వికాసం పథకం ఈనెల ఐదు తో ముగియనున్నది కనుక రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాలకు ఆర్థిక సహాయం చేయాలి అన్న ప్రభుత్వం ఈ పథకానికి సంబంధించి మండలాలలో క్యాస్ట్ ఇన్కమ్ సర్టిఫికెట్లు లేట్ అవుతున్నాయి కనుక ఈ పథకాన్ని ఇంకా కొంత కాలం పొడిగించవలసిందిగా స్థానిక ఎమ్మెల్యే తో పాటు ప్రభుత్వాన్ని నికి విజ్ఞప్తి చేస్తున్నాం అదే సమయంలో నిరుద్యోగ యువతతో పాటు ప్రభుత్వ పెద్దలు కూడా అందరికీ సహాయం చేయాలని దృక్పథంతో ఈ పథకాన్ని ప్రారంభించారు కాబట్టి గత పాలకులు దళిత బంధు ఒకటే నియోజకవర్గంలో ఇచ్చారు కనుక ఈ పథకాన్ని రాష్ట్రవ్యాప్తంగా అందేలా చూడాలని తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం నాయకులు విజ్ఞప్తి చేస్తున్నారు

# పచ్చిమిర్చి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి



రేపల్లె, ( జనం రిపోర్టర్ ) : బాపట్ల జిల్లా చెరుకుపల్లి మండలంలో రేపల్లె నియోజకవర్గం సమన్వయకర్త డాక్టర్ ఈవూరు గణేష్ నాయకత్వంలో పచ్చిమిర్చి రైతులకు కనీస మద్దతు ధర ప్రకటించాలని వైయస్సార్సీపి రేపల్లె ఆధ్వర్యంలో తుమ్మలపాలెం, పరిసర ప్రాంతాల్లో పర్యటించి పచ్చిమిర్చి పండించేటువంటి రైతులను, కౌలు రైతులను, కూలీలను కలిసి వారు పడుతున్నటువంటి ఇబ్బందులను శుక్రవారం అడిగి తెలుసుకుని వారికి మద్దతుగా, అండగా ఉంటాం అన్న భరోసా కల్పించిన అనంతరం, గౌరవనీయ చెరుకుపల్లిఎం ఆర్ ఓ కి భారీ సంఖ్యలో ర్యాలీగా వెళ్లి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు బాపట్ల జిల్లా అధ్యక్షులు డాక్టర్ మేరుగ నాగార్జున ముఖ్య అధ్యక్షులుగా పాల్గొనడం జరిగింది. మరియు ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి నాయకులు, మండల కన్వీనర్లు, జిల్లా, నియోజకవర్గ,మండల స్థాయి అనుబంధ విభాగాల అధ్యక్షులు మరియు సర్పంచులు, ఎంపీటీసీలు, సీనియర్ పార్టీ నాయకులు, రైతులు వైఎస్ఆర్సిపి కార్యకర్తలు, అభిమానులు శ్రేయోభిలాషులు,పాల్గొన్నారుఈ సందర్భంలో ఎమ్మార్వో కి ఈ కింది విధంగా వినతి పత్రం ఇవ్వడం జరిగింది.బాపట్ల జిల్లాలోని, చెరుకుపల్లి మండలంలో తుమ్మలపాలెం పంచాయతీ పరిసర ప్రాంతాలలో సుమారు వెయ్యి ఎకరాలు పచ్చిమిర్చి సాగు చేస్తున్నారు.ఈ ప్రాంతంలో రైతులు ఎక్కువగా పండించే వాణిజ్య పంట పచ్చిమిర్చి కావడం విశేషం.గత ప్రభుత్వ పాలనలో పచ్చిమిర్చికి మంచి గిట్టుబాటు ధర ఉండేది.గత సంవత్సరం 2023-24లో సుమారు 50 కిలోల మిర్చి బస్తాకు రూ.1500/- నుండి రూ.3000/- ల రూపాయల వరకు ధర ఉండేది. పచ్చిమిర్చి సాగు చాలా ఖర్చుతో కూడిన పని, ఒక ఎకరా సాగు చేయడానికి రైతుకు రూ.1,30,000/- నుండి రూ.1,50,000/- వరకు ఖర్చు అవుతుంది దిగుబడి బాగా ఉన్నప్పటికీ మంచి గిట్టుబాటు ధర ఉంటేనే పచ్చిమిర్చి రైతులకు ఆశించిన ఫలితం ఉంటుంది ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కనీస గిట్టుబాటు ధర లేకపోవడం వలన 50 కిలోల బస్తా కి రూ.300/- నుండి రూ. 500/- ధర మాత్రమే పలుకుతుంది కూలీ గోతాల ఖర్చులకు కూడా వచ్చిన డబ్బులు సరిపోవడం లేదు అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు గతంతో పోలిస్తే కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత కరెంటు చార్జీలు, ఎరువుల ధరలు, కూలి రేట్లు కూడా అధికంగా ఉండడం వల్ల పెట్టుబడి ఎక్కువ అవ్వడం వలన రైతులకు తలకు మించిన భారమై తీవ్రంగా నష్టపోతున్నామని వాపోతున్నారు గిట్టుబాటు ధర లేకపోవడం వలన చాలామంది రైతులు కొన్ని వందల ఎకరాల్లో తాము కష్టపడి పండించిన పంటను కోయకుండా వదిలేస్తున్నారు చాలామంది రైతులు నిండా మునిగిపోయి అప్పుల ఊబిలోకి వెళ్ళిపోతున్నారు కావున తమరు దయచేసి ప్రభుత్వ పెద్దలు పచ్చిమిర్చి రైతులను ఆదుకోవాలని, పచ్చిమిర్చికి కనీస మద్దతు ధర ప్రకటించాలని, ప్రభుత్వం దీని మీద సత్వరమే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నాము.



## ఎటపాక మండల అధికారులకు ప్రసాదాలను అందజేసిన స్వామీజీ మరియు గుండాల ఎంపీటీసీ

గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి.



ఎటపాక (జనం రిపోర్టర్) : భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి సన్నిధికి అతి సమీపంలో ఉన్న ఉష్ణ గుండాల ప్రాంతంలో , ఈ నెల 12 నుంచి 23 వరకు శ్రీ అష్టలక్ష్మి యాగాన్ని అత్యంత వైభవోపేతంగా నిర్వహించడం జరిగింది. లోక కళ్యాణం కోసం నిర్వహించిన ఈ మహా కార్యక్రమంలో శ్రీ పీతాంబరం రఘునాథ చార్య స్వామీజీ ఆధ్వర్యంలో భక్తులందరికీ చక్కని ఆరోగ్యం, మంచి ఆయుషు మరియు ఆర్థిక వనరులు, ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని తలపెట్టిన ఈ మహా యాగం కార్యక్రమం విజయవంతం కావడం జరిగింది. స్వామీజీ మరియు స్థానిక గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకట్రామిరెడ్డి కలసి ఎటపాక



మండల అధికారులు అందరికీ కూడా అమ్మవారి ఫోటో ఫ్రేమ్ మరియు ప్రసాదాలను అందించి వారందరికీ కూడా స్వామీజీ అమ్మవారి మంగళ శాసనాలను ఇవ్వడం జరిగింది. అంతేకాకుండా ఈ మహా యాగం కార్యక్రమం కోసం పాటుపడినటువంటి యాగ కమిటీ సభ్యులైన నక్కా భాస్కరరావు, గాదె మాధవరెడ్డి , గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి, కంభంపాటి సురేష్, మరియు అష్టలక్ష్మి దీపిక వైభవ కమిటీ సభ్యులందరినీ మరియు ఈ కార్యక్రమానికి ప్రత్యక్షంగా పరోక్షంగా సహాయపడిన వారందరికీ కూడా స్వామీజీ వారందరికీ కూడా మంగళా శాసనాలను ఇవ్వడం జరిగింది.

## విజ్ఞాన్స్ వర్సిటీలో ఘనంగా ఇఫ్తార్ వేడుకలు.







పొన్నూరు (జనం రిపోర్టర్) :ధాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ పండుగని విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య అన్నారు. చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో శుక్రవారం ఇఫ్తార్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా విద్యార్థులు, వడ్లమూడి గ్రామ ముస్లిం సోదరులతో కలిసి విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రంజాన్ పండుగ వెనుక మానసిక, శారీరక వికాసం వంటి ఎన్నో విశేషాలు కూడా ఉన్నాయన్నారు. నెలవంక దర్శనంతో మొదలై, మళ్లీ నెలవంక దర్శనంతోనే ముగుస్తుందని తెలిపారు. ఆధ్యాత్మికంగా ఎంతో ప్రాముఖ్యమున్న రంజాన్ మాసం ప్రత్యేక ప్రార్థనలు, కఠిన రోజా ఉపవాస దీక్షలు, దాన ధర్మాలు, ఆధ్యాత్మిక సందేశాలతో సాగుతుందన్నారు. మహ్మద్ ప్రవక్త "లా ఇల్లాహ" అనే సూత్రం ప్రకారం మానవులను కష్టాల నుంచి కాపాడేందుకు ఈ మాసాన్ని సృష్టించినట్లు చరిత్ర చెబుతోందన్నారు. ఈ మాసంలో రోజుకు ఐదు పర్యాయాలు నమాజ్‌తో పాటు ప్రత్యేక ప్రార్థనలు చేయాలన్నారు. అల్లా రక్షణ, కరుణ పొందాలనే లక్ష్యంతో రంజాన్ మాసంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తారని, ప్రతి ఒక్కరూ ఉన్నదానిలో ఎంతోకొంత దానధర్మాలు చేస్తారని, సేవా దృక్పథానికి, సహనానికి ప్రతీకగా ఈ పండుగను జరుపుకోవడం సంతోషంగా ఉంటుందని తెలిపారు. మానవీయ విలువలను తెలియజేసే పవిత్ర ఖురాన్ గ్రంథాన్ని తప్పకుండా ఈ రంజాన్ మాసంలో ప్రతి ఒక్కరూ చదవడం గానీ వినడంగాని చేయాలనే నియమం కూడా ఉందని తెలియజేసారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ వర్సిటీ వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, విద్యార్థులు, వడ్లమూడి గ్రామ ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని అభివృద్ధి చేసుకుందాం




ఆత్మకూర్ వనపర్తి జిల్లా ప్రతినిధి (జనం రిపోర్టర్) : ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లి., రేచింతల (వీరరాఘవపురం సంఘ కార్యాలయంలో శుక్రవారం మహాజన సభ సమావేశము నిర్వహించారు. మన సంఘం నందు మొత్తం సభ్యులుగా 1329 మంది ఉన్నారు. మన సంఘము నుండి రైతులకు ఎరువులు,విత్తనాలు సరఫరా చేయడము, 5 గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం, సన్న రకానికి బోనస్ 500 రూపాయలు అదనంగా ఇవ్వడం రైతులు సకాలంలో పంట ఋణాలు చెల్లించి, రెన్యువల్ చేసుకోని సంఘమును అబివృద్ధి పథములో ముందుకు సాగాలని సింగిల్ విండో చైర్మన్ వి లక్ష్మీకాంత్ రెడ్డి అన్నారు .మహాజన సభ సమావేశములో రైతులకు తెలిపారు. ఇట్టి కార్యక్రమానికి ఎస్బిఐ బ్యాంకు అసిస్టెంట్ మేనేజర్ లోకేష్ యాదవ్, ప్రజా ప్రతినిధులు, సంఘ డైరెక్టర్లు కే కొండన్న, ఎచ్ నాగన్న, గొల్ల తిరుపతన్న, గొల్ల కురుమన్న, ఎరుకలి హనుమంతు, కుర్వ బాలయ్య, సద్దాల దేవేంద్రం, కుర్వ రాములు, ఎచ్ లక్ష్మమ్మ, ఎ నరేందర్ రెడ్డి, లక్ష్మీదేవమ్మ, బి శ్రీనివాసులు రైతులు అందరూ పాల్గొని మహాజన సభ సమావేశాన్ని విజయవంతం చేశారని సంఘ సీఈవో కె రవి కుమార్ తెలిపారు.

## నేడు రాజవొమ్మంగి ఉపాధి హామీ పథకం కార్యాలయం వద్ద జాబ్ మేళా

రాజవొమ్మంగి, మార్చి 28 జనం రిపోర్టర్:అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల కేంద్రంలోని స్థానిక ఉపాధి హామీ పథకం కార్యాలయం వద్ద శనివారం నిరుద్యోగులకు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ఏపిఎం రెడ్డి బాబు మీడియాకు వెల్లడించారు పదవతరగతి ఆపై చదువుకొని ఉన్న 18 సంవత్సరాలు నిండి 35 సంవత్సరాల లోపు నిరుద్యోగులు సంబంధిత దస్త్రాలతో కార్యాలయంకు వచ్చి ఈ జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు ఉపాధి హామీ పథకం ద్వారా వందరోజులు పూర్తి చేసుకొన్న కుటుంబాల వారికి ప్రాధాన్యం ఇవ్వబడునన్నారు

## రేషన్ షాప్ డీలర్లతో పంచాయతీ కార్యదర్శితో సమావేశం నిర్వహించిన జిల్లా అదనపు కలెక్టర్..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి: మార్చి 28 (జనం రిపోర్టర్)అదనపు కలెక్టర్ వికారాబాద్ వికారాబాద్ జిల్లాలోని రేషన్ షాప్ డీలర్స్ అధ్యక్షులతో మరియు కార్యదర్శులతో మరియు జిల్లా అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి తేదీ 1-4-2025 నుంచి సన్న బియ్యం డిస్ట్రిబ్యూషన్ పై డీలర్స్ కి అవగాహన కల్పించడం జరిగింది. లాంచనముగా మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా తేదీ 30-3- 2025 నాడు సన్న బియ్యం డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమం సూర్యాపేట జిల్లా నందు ప్రారంభం అవుతుంది ఉన్నది. తదుపరి జిల్లాలలో తేదీ 01-04-2025 నుంచి రేషన్ షాపుల ద్వారా కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం జరుగుతుందని డీలర్స్ కి తెలియజేస్తూ పంపి నీ దారులకు సన్న బియ్యం మాత్రమే ఇవ్వాలని తెలియజేయడం జరిగింది ఒకవేళ సన్న బియ్యం కు బదులుగా దొడ్డు బియ్యం ఇచ్చినట్లయితే సంబంధిత డీలర్స్ పై కఠినమైన చర్యలు తీసుకుంటామని తెలియజేయడం జరిగింది ఇట్టి కార్యక్రమమును జయప్రదం చేయాల్సిందిగా రేషన్ షాప్ డీలర్స్ కి మరియు జిల్లా యంత్రాంగమునకు తెలియజేయడం జరిగింది. ఇప్పటికే జిల్లాలోని 588 రేషన్ షాపులకు సన్న బియ్యం పంపించడం జరిగింది అని కూడా తెలియజేయడం జరిగింది.అదనపు కలెక్టర్ వికారాబాద్.

## పాత్రికేయులకు ఘనంగా సన్మానం



రాజవొమ్మంగి,మార్చి 28 జనం రిపోర్టర్:అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల కేంద్రంలో మండల పాత్రికేయుల కమిటీ అధ్యక్షులు ఆరిపాక సూరిబాబు అధ్యక్షతన శుక్రవారం పాత్రికేయులు సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో ఇటీవల అల్లూరి జిల్లా పాత్రికేయులు ఎన్నికలు జరిగిన నేపథ్యాన్ని పురస్కరించుకుని ఈ ఎన్నికల్లో రాజవొమ్మంగి మండలం తరపున జిల్లా మీడియా కమిటీ అధ్యక్షులుగా ఈక శ్రీనివాస్ ను,జిల్లా ప్రింట్ మీడియా సహాయ కార్యదర్శిగా తూపాటి వీర్రాజు ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ సందర్భంగా మండల ప్రెస్ కమిటీ సభ్యులు ఎన్నికైన ఇరువురిని దుస్సాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు ఈకార్యక్రమంలో తూపాటి వీర్రాజు,ఈక శ్రీనివాస్ మాట్లాడుతూ నేటి సమాజంలో పాత్రికేయులు పాత్ర కీలకమని,ప్రజలకు అధికారులకు పాత్రికేయులు వారధులని పేర్కొన్నారు సమాజ శ్రేయస్సు కొరకు పాత్రికేయులు పాటు పడాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో వెంకటేశ్వరరావు,పోలిన సత్యనారాయణ,సోమిరెడ్డి రాజు,దుర్గా ప్రసాద్,తాటితూరి వినీత్,పాపాని బద్రి,నీలాద్రి సతీష్,కరాసు వినయ్,కరాసు శ్రీనివాస్,లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

## కూటమి ప్రభుత్వం గెలుపు తో మొక్కును తీర్చుకున్న వేలేరుపాడు బీజేపీ పార్టీ మండల ప్రధాన కార్య దర్శి:సారె బాబ్జి



వేలేరుపాడు:(జనం రిపోర్టర్) :వేలేరుపాడు : కూటమి గెలిచి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తే నీకు తల నీలాలు సమర్పిస్తాను అని వేలేరుపాడు బీజేపీ పార్టీ మండల ప్రధాన కార్య దర్శి సారె. బాబ్జి 2024లో ద్వారకా తిరుమల (చిన్న తిరుపతి) వేంకటేశ్వర స్వామికి మొక్కుకున్నా అని తన మొక్కును సాక్షాత్తు ఆ వెంకటేశ్వరుడే కరుణించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి గెలిచి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన నేపథ్యంలో తిరుమల వెళ్లి మొక్కు తీర్చుకున్నానని బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి చెప్పారు. కూటమి గెలిస్తే రాష్టంలో సుభిక్షమైన పరిపాలన సాగుతుందని, రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు పెడుతుందని తాను ముందే ఊహించానని అన్నారు, ఆ వెంకటేశ్వరుడి దయతో ఆంధ్రప్రదేశ్ లో కూటమే గెలిచిందని, ధర్మమే గెలిపించిందని అన్నారు.

## రాజీవ్ యువ వికాస పథకము ద్వార స్వయం ఉపాధి పథకాలకు దరఖాస్తులు చేసుకోవాలని డిఎండబ్ల్యూఓ హనుమంతరావు తెలిపారు..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 28 (జనం రిపోర్టర్)తెలంగాణ ప్రభుత్వం ద్వార మైనారిటీలు అనగా ముస్లిములు, క్రైస్తవులు, సిక్కులు, బౌద్ధులు, జైనులు మరియు పారశిల కొరకు అర్హులైన అభ్యర్థులు ఓబి ఎంఎంఎస్పోర్టల్ ద్వారా ఏప్రిల్ 5వ తేదీ లోపు రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. అర్హతలు: వ్యవసాయ పథకాలకు 21-55 సంవత్సరాలు (జూలై 1నాటికి), వ్యవసాయ మరియు సంబంధిత రంగాలకు: 21 నుండి 60 సంవత్సరాలలోపు వయసు కలిగి ఉండాలని ఆయన తెలిపారు.దరఖాస్తు చేసుకునే వారికి ఆధార్ , రేషన్ కార్డు, ఆదాయ ధ్రువపత్రం కలిగి ఉండాలని ఆయన తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో సంవత్సరానికి రూ.1,50,000 లోపు, పట్టణ ప్రాంతాలలో సంవత్సరానికి రూ.2,00,000 మించకుండ ఉండాలని అన్నారు.తెలంగాణ ఏర్పాటు తర్వాత జారీ చేసిన కుల ధ్రువికరణ పత్రము కలిగి ఉండాలని తెలిపారు.రవాణా పథకాలకు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని,అదేవిధంగా వ్యవసాయ పథకాలకు పథకాలకు పట్టాదార్ పాస్ బుక్ ఉండాలని తెలిపారు.దివ్యాంగులకు సదరం ధ్రువపత్రం కలిగి ఉండాలని అన్నారు. మొత్తం లక్ష్యంలో మహిళలకు కనీసం 25 శాతం, అదేవిధంగా ఒంటరి మరియు వితంతువులు, వికలాంగులు కనీసం 5 శాతం అర్హులని తెలిపారు. తెలంగాణ ఉద్యమ వీరులు, ఎస్సీ ఉపవర్గ ఉద్యమాల్లో త్యాగం చేసిన వారి కుటుంబాలు, స్వయం ఉపాధిక లో నైపుణ్యం ఉన్నవారు ఓబి ఎంఎంఎస్ పోర్టల్లో నమోదు చేసుకొని అట్టి ఫారమ్ ను డౌన్లోడ్ చేసుకొని తెలుపబడిన డాక్యుమెంట్లతో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.గ్రామీణ ప్రాంతాలకు చెందిన వారు మండల ప్రజా పరిషత్ కార్యాలయము నకు సమర్పించాలని అదేవిధంగా పట్టణ ప్రాంతాలకు చెందిన వారు మున్సిపల్ కార్యాలయములో సమర్పించాలని ఆయన తెలిపారు.ఒక కుటుంబానికి/రేషన్ కార్డు కి చెంది గత 5 సంవత్సరాల్లో ప్రభుత్వము నుండి లబ్ది (సబ్సిడీ) పొందిన వారు అనర్హులని ఆయన తెలిపారు.ఆర్థికంగా సాధ్యమయ్యే స్వయం ఉపాధి కార్యకలాపాన్ని ఎంపిక చేసుకోవాలి డిఎండబ్ల్యుఓ హన్మంతరావు తెలిపారు.

## పార్టీని నమ్ముకుని పనిచేసే వారికి తగిన గుర్తింపు గణజాల తాతారావు



రాజవొమ్మంగి, మార్చి 28 జనం రిపోర్టర్:తెలుగుదేశం పార్టీ ని నమ్ముకుని కష్టించి పనిచేసినవారికి తగిన గుర్తింపు దక్కుతుందని మరోసారి రుజువయ్యిందని శుక్రవారం మాజీ సొసైటీ అధ్యక్షులు గణజాల తాతారావు అన్నారు రంపచోడవరం నియోజకవర్గం రాజవొమ్మంగి మండలంలో శరభవరం పంచాయతీ వనకరాయి గ్రామ నివాసి లోతా లక్ష్మణరావు ఎన్నో ఏళ్లుగా తెలుగుదేశం పార్టీ పనిచేస్తున్నారు తెలుగుదేశం పార్టీ ని నమ్ముకుని కష్టించి, ప్రజలు పార్టీ మన్నన్లు పొంది శరభవరం సర్పంచ్ గా 3సార్లు భాద్యతలు నిర్వహించి అందరి మన్ననలు పొంది మంచి వాడిగా గుర్తింపు ఉంది వివాద రహితుడుగా, పార్టీ నిబద్ధత గల వ్యక్తిగా పేరు ప్రఖ్యాతులు సంపాదించుకున్నారు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు,డిప్యూటీ సీఎం పవన్, యువ నాయకులు లోకేష్ ఆదేశాల మేరకు నియోజకవర్గం నుంచి లక్ష్మణరావు పేరును సూచించిన రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి మన యువ నాయకుడు భాస్కర్ ఆశీస్సులతో రంపచోడవరం మార్కెటింగ్ కమిటీ అధ్యక్షులుగా లోతా లక్ష్మణరావు ఎంపికయ్యారు.ఈ ఎంపిక పట్ల నియోజకవర్గ నాయకులు,కార్యకర్తలు అభిమానులు తదితరులు హర్షం వ్యక్తం చేస్తున్నారు

## గౌరిదేవి పేటలో అంతిమయాత్ర పై తేనెటీగల దాడి చేసిన వైనం



ఎటపాక (జనం రిపోర్టర్) :అల్లూరి సీతారామరాజు జిల్లా,ఎటపాక మండలం యాత్రలో పలువురిపై తేనెటీగల దాడి చేసిన ఘటన చోటు చేసుకుంది వివరాల్లోకి వెళితే గ్రామంలో కొప్పుల పల్లమ్మ అనే మహిళ గుండె పోటుతో గురువారం మరణించగా శుక్రవారం అంత్యక్రియల నిమిత్తం బంధుధువులు ,సన్నిహితులు మృతురాలి వద్దకు చేరుకుని శ్రద్ధాంజలి ఘటించి భారీగా అంత్యక్రియల నిమిత్తం బయలుదేరిన క్రమంలో ఈ దుర్ఘటన చోటు చేసుకోవడంతో అందరూ ఒక్కసారిగా ఖంగుతిన్నారు ఒక్కసారిగా తేనెటీగల దండు దాడి చేయడంతో విధిలేక పార్ధీవ దేహాన్ని రోడ్డుపై ఉంచి ఎటువారు అటు పరుగులు తీసినా తేనెటీగలు అప్పటికే ఉధృతంగా దాడి చేయడంతో పలువురు తీవ్రంగా గాయపడ్డారు వెంటనే వారిని గౌరి దేవి పేట పిహెచ్సీ వైద్యులు దేవీనాథ్,శ్రీదేవి త్వరిత గతిన వైద్యం అందించారుదానిలో నలుగురు పరిస్దితి విషమంగా ఉండడంతో భద్రాచలం ఏరియా హాస్పిటల్ కి హుటాహుటిన తరలించారు.అనంతరం పార్ధీవ దేహానికి అంత్యక్రియలు నిర్వహించారు. ., అల్లూరి సీతారామరాజు జిల్లా,ఎటపాక మండలం గౌరిదేవిపేట పంచాయతీ గన్నేరుకొయ్యపాడు లో ఓ మహిళ అంతిమ యాత్రలో పలువురిపై తేనెటీగల దాడి చేసిన ఘటన చోటు చేసుకుంది వివరాల్లోకి వెళితే గ్రామంలో కొప్పుల పల్లమ్మ అనే మహిళ గుండె పోటుతో గురువారం మరణించగా శుక్రవారం అంత్యక్రియల నిమిత్తం బంధుధువులు ,సన్నిహితులు మృతురాలి వద్దకు చేరుకుని శ్రద్ధాంజలి ఘటించి భారీగా అంత్యక్రియల నిమిత్తం బయలుదేరిన క్రమంలో ఈ దుర్ఘటన చోటు చేసుకోవడంతో అందరూ ఒక్కసారిగా ఖంగుతిన్నారు ఒక్కసారిగా తేనెటీగల దండు దాడి చేయడంతో విధిలేక పార్ధీవ దేహాన్ని రోడ్డుపై ఉంచి ఎటువారు అటు పరుగులు తీసినా తేనెటీగలు అప్పటికే ఉధృతంగా దాడి చేయడంతో పలువురు తీవ్రంగా గాయపడ్డారు వెంటనే వారిని గౌరి దేవి పేట పిహెచ్సీ వైద్యులు దేవీనాథ్,శ్రీదేవి త్వరిత గతిన వైద్యం అందించారుదానిలో నలుగురు పరిస్దితి విషమంగా ఉండడంతో భద్రాచలం ఏరియా హాస్పిటల్ కి హుటాహుటిన తరలించారు.అనంతరం పార్ధీవ దేహానికి అంత్యక్రియలు నిర్వహించారు. .

## సొంత నిధులతో వీధిలైట్లు వేయించిన మహమ్మద్ ఇమ్రాన్...అభినందించిన 23వ వార్డు సభ్యులు...



వికారాబాద్ జిల్లా ప్రతినిధి: మార్చి 28 (జనం రిపోర్టర్)వికారాబాద్ పట్టణం 23 వార్డులో గత కొన్ని రోజులుగా వీధిలైట్లు వెలగడం లేదని,దీనివలన రాత్రివేళలో బయటకు వెళ్లాలంటే భయపడే పరిస్థితి వస్తుందని



అసలే రంజాన్ మాసం నమాజ్ వంటి ప్రార్థనలకు ఎదుర్కొంటున్నామని వార్డు సభ్యులు మున్సిపల్ కమిషనర్ ని కోరిన ఎలాంటి స్పందన రాలేదని ఈ విషయాని ఎంఐఎం పట్టణ అధ్యక్షులు మహ్మమద్ ఉస్మాన్ కీ కాలనీ వాసులు తెలుపడంతో అదే వార్డుకు చెందిన ఎంఐఎం ముఖ్య నాయకులు మహమ్మద్ ఇమ్రాన్ కు వికారాబాద్ ఎంఐఎం పార్టీ పట్టణ అధ్యక్షులు మొహమ్మద్ ఉస్మాన్ వీధిలైట్లు అమర్చాలని ఆదేశించడంతో మహమ్మద్ ఇమ్రాన్ ముందుకు వచ్చి తన సొంత నిధులతో 50 వీధి లైట్లను స్తంభాలకు బిగించారు.దీంతో కాలనీవాసులు మహమ్మద్ ఇమ్రాన్ ను అభినందించారు. అనంతరం ఈద్గాల వద్ద పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని,పిచ్చి మొక్కలను జెసిబి సహాయంతో శుభ్రం చేయించారు. రంజాన్ మాసమే అని కాకుండా రాత్రి వేళల్లో కాలనీవాసుల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తడంతో తాను ముందుకు వచ్చి ఈ వీధిలైట్లు అమర్చినట్లు మహమ్మద్ ఇమ్రాన్ తెలిపారు.

## వికారాబాద్ పట్టణంలోని చిగుళ్ళపల్లి గ్రౌండ్స్ లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి, వికారాబాద్ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్..!!





వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనం రిపోర్టర్) :రంజాన్ ఉపవాస దీక్షల సందర్భంగా మహబూబ్ అలీఖాన్ నవాబ్ ఏర్పాటు చేసిన ఈ ఇఫ్తార్ విందులో పాల్గొన్న అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్ కుమార్ ముందుగా ప్రార్ధనలలో పాల్గొని అనంతరం ముస్లిం సోదరులకు ఖర్జూర తినిపించి ఈరోజు ఉపవాస దీక్షను విరమింపచేసారు. గ్యాక్ ట్రస్టి గడ్డం అనన్య, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, ముస్లింలు ఈ ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు.

## సురేంద్రగాడ్లింగ్, జ్యోతిజగతప్‌ల బెయిల్ పిటిషన్‌లు వాయిదా




న్యూఢిల్లీ : ఎల్గార్ పరిషత్ కేసులో అరెస్టయిన న్యాయవాది సురేంద్ర గాడ్లింగ్, సామాజిక కార్యకర్త జ్యోతి జగ్‌తప్‌ల బెయిల్ పిటిషన్‌పై విచారణను సుప్రీంకోర్టు రెండు వారాలకు వాయిదా వేసింది. సామాజిక కార్యకర్త మహేష్ రౌత్‌కు మంజూరు చేసిన బెయిల్‌ను సవాలు చేస్తూ జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్‌ఐఎ) దాఖలు చేసిన పిటిషన్‌ను కూడా జస్టిస్ ఎం.ఎం. సుందరేష్, జస్టిస్ రాజేష్ బిందాల్‌లతో కూడిన ధర్మాసనం గురువారం వాయిదా వేసింది. మహేష్ రౌత్‌కు బాంబే హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. అయితే ఆయన బెయిల్‌ను సవాలు చేస్తూ ఎన్‌ఐఎ సుప్రీంకోర్టును ఆశ్రయించడంతో ఆ ఉత్తర్వులపై స్టే విధించింది. మావోయిస్టులకు సాయం అందించారని, పరారీలో ఉన్న వారితో పాటు సహ నిందులతో ఈ కేసుకు కుట్ర పన్నారని న్యాయవాది సురేంద్ర గాడ్లింగ్‌పై ఎన్‌ఐఎ ఆరోపించింది. యుఎపిఎ చట్టంలోని పలు సెక్షన్లు, ఐపిసి కింద ఆయనపై కేసు నమోదైంది. ఎల్గార్ పరిషత్-మావోయిస్ట్ సంబంధాల కేసులో కూడా సురేష్ గాడ్లింగ్ ప్రమేయం ఉందని ఆరోపించింది. 2017 డిసెంబర్ 31న పూణెలో నిర్వహించిన ఎల్గార్ పరిషత్‌లో రెచ్చగొట్టే ప్రసంగాలు చేసిన కబీర్ కళా మంచ్ (కెకెఎం) గ్రూపులో జ్యోతి జగతప్ చురుకైన సభ్యురాలిగా ఉన్నారని హైకోర్టు ఆరోపించింది. 2022 ఫిబ్రవరిలో ఆమెకు బెయిల్ నిరాకరించడాన్ని సవాలు చేస్తూ జ్యోతి జగతప్ దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు తోసిపుచ్చింది.

## వక్ఫ్ సవరణ బిల్లుకి వ్యతిరేకంగా అసెంబ్లీలో తీర్మానాన్ని ప్రవేశపెట్టిన ఎం.కె స్టాలిన్



చెన్నై : కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన వక్ఫ్ సవరణ బిల్లు 2024కు వ్యతిరేకంగా తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె స్టాలిన్ గురువారం రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా వక్ఫ్ సవరణ బిల్లు ముస్లిం హక్కుల్ని నాశనం చేస్తోంది స్టాలిన్ అన్నారు. నేడు ఆయన ఈ బిల్లుపై అసెంబ్లీలో మాట్లాడుతూ.. 'కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర హక్కులు, సంస్కృతి సంప్రదాయాలకు వ్యతిరేకంగా పథకాలను ప్రవేశపెడుతోంది. భారతదేశంలో వివిధ సంస్కృతులు, సంప్రదాయాలు, భాషలు ఉన్నాయి. కానీ వారు రాష్ట్రాలపై ప్రతీకారం తీర్చుకునే ఉద్దేశంతోనే వీటన్నింటినీ చేస్తున్నారు. ఇటీవల కేంద్రం తెచ్చిన వక్ఫ్ సవరణ బిల్లు ముస్లింలకు వ్యతిరేకంగా ఉంది. ఈ బిల్లు ముస్లిం హక్కుల్ని నాశనం చేస్తోంది. కేంద్ర ప్రభుత్వం ముస్లింల సంక్షేమం గురించి గానీ, హక్కుల గురించి గానీ ఎప్పుడూ ఆలోచించలేదు. కాబట్టి కేంద్రం తెచ్చిన ఈ బిల్లుకి వ్యతిరేకంగా మేము తీర్మానం చేయాల్సిన స్థితిలో ఉన్నాము' అని ఆయన అన్నారు. వక్ఫ్‌బోర్డులో ఇద్దరు ముస్లిమేతరులు భాగం కావడం.. వక్ఫ్ ఆస్తుల్ని ఆక్రమించుకోవడానికి ఒక మార్గం. దీనికే ముస్లింలు భయపడుతున్నారు. ఇది మత స్వేచ్ఛకు విరుద్ధం. ముస్లిం మనోభావాలను దెబ్బతీస్తోంది. వీటిపై కేంద్ర ప్రభుత్వం పట్టించుకోదు. ఈ బిల్లు జెపిసిలోని డిఎంకె సభ్యులు ఎ.రాజా, ఎం.ఎం అబ్దుల్లా దీనికి వ్యతిరేకంగా మాట్లాడారు. డిఎంకెతో సహా అనేక పార్టీలు దీనిని వ్యతిరేకించాయి. వక్ఫ్ బిల్లును పార్లమెంటులో ఎప్పుడైనా ప్రవేశపెట్టవచ్చు. ప్రతిపక్షంగా ఈ బిల్లును మేము వ్యతిరేకిస్తున్నాము. ఈ సవరణ భవిష్యత్తులో వక్ఫ్‌బోర్డును అణిచివేస్తుంది. అందుకే వక్ఫ్ సవరణ బిల్లుకి వ్యతిరేకంగా నేను తీర్మానాన్ని ప్రవేశపెడుతున్నట్లు స్టాలిన్ తెలిపారు.

## అమెరికా ఆటో టారిఫ్‌లు మా దేశంపై ప్రత్యక్ష దాడి



టొరంటో : అమెరికా ఆటోలపై విధించిన టారిఫ్‌లపై కెనడా ధ్వజమెత్తింది. ఈ టారిఫ్‌లు తమ దేశంపై ప్రత్యక్ష దాడిగా అభివర్ణించింది. "అమెరికా టారిఫ్‌లు మా దేశంపై ప్రత్యక్ష దాడి, మా కార్మికులను రక్షించుకుంటాం, మా కంపెనీలను రక్షించుకుంటాం, మా దేశాన్ని రక్షించుకుంటాం" అని ప్రధాని మార్క్ కార్నీ పేర్కొన్నారు. అయితే ప్రతీకార చర్యలకు ముందు ట్రంప్ ఉత్తర్వులను పరిశీలించాల్సివుందని అన్నారు. ఇది అన్యాయమని దుయ్యబట్టారు. మందస్తుగా 1.4 బిలియన్ డాలర్ల 'వ్యూహాత్మక ప్రతిస్పందన నిధి'ని ప్రకటించారు. ఈ నిధి ట్రంప్ విధించే సుంకాల వలన ప్రభావితమైన కెనడా ఆటో ఉద్యోగాలను కాపాడుతుందని అన్నారు. ఆటోలు కెనడా రెండవ అతిపెద్ద ఎగుమతిగా ఉన్నాయని, ఈ పరిశ్రమలతో 1,25,000 మందికి ప్రత్యక్షంగా ఉపాధి కల్పిస్తుండగా, సుమారు 5,00,000 మందికి సంబంధిత పరిశ్రమలలో పరోక్షంగా ఉపాధి కలుగుతోందని అన్నారు. కెనడా ప్రభుత్వం ఆటో కార్మికులకు అండగా ఉంటుందని అన్నారు. అమెరికా సంబంధాలపై ప్రత్యేక కేబినెట్ గురువారం సమావేశం కానుంది. ఈ కమిటీకి అధ్యక్షత వహించేందుకు ఎన్నికల ప్రచారాన్ని వీడి తాను ఒట్టావాకు వెళ్లనున్నానని అన్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ బుధవారం ఆటో దిగుమతులపై 25 శాతం సుంకాలను విధిస్తున్నట్లు ప్రకటించారు. ఇవి శాశ్వతమని అన్నారు. ట్రంప్ గతంలోనూ మెక్సికో , కెనడాల నుండి దిగుమతులపై అమెరికా వాహన తయారీదారులకు కొత్త సుంకాలపై ఒక నెల మినహాయింపు ఇచ్చిన సంగతి తెలిసిందే. రెండవసారి అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన ట్రంప్ టారిఫ్‌లతో ప్రపంచవ్యాప్తంగా వాణిజ్యయుద్ధానికి తెరతీశారు. పొరుగు దేశాలపై కొత్త సుంకాలు విధిస్తూ అనిశ్చితిని పెంచుతూనే ఉన్నారు.

## కేరళలో పాఠశాల ప్రవేశ వయస్సు మార్పు!



తిరువనంతపురం: కేరళలో పాఠశాల ప్రవేశ వయస్సు ఆరేళ్లుగా మార్చవచ్చని మంత్రి వి. శివన్‌కుట్టి అన్నారు. అధికారిక విద్య కోసం ప్రస్తుతం రాష్ట్రంలో పాఠశాల ప్రవేశ వయస్సు ఐదు సంవత్సరాలుగా ఉంది. దీనిని 2026-27 విద్యా సంవత్సరం నుండి ఆరు సంవత్సరాలకు పెంచవచ్చని మంత్రి తెలిపారు. ఆరు సంవత్సరాల వయస్సు తర్వాత పిల్లలు అధికారిక విద్యను అభ్యసించేందుకు సిద్ధంగా ఉంటారని శాస్త్రీయ అధ్యయనాలు సూచిస్తున్నాయని ఆయన తెలిపారు. అందుకే విద్యాపరంగా అభివృద్ధి చెందిన అన్ని దేశాలు అధికారిక విద్యలో ప్రవేశ వయస్సును ఆరు సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువగా ఉందని పేర్కొన్నారు. కానీ కేరళ సమాజం ఐదు సంవత్సరాల వయస్సులో పిల్లలను మొదటి తరగతిలో చేర్చుకుంటోందని, అయితే ఆరేళ్ల వయస్సులోనే పెద్ద సంఖ్యలో పిల్లలు పాఠశాలలో చేరుతున్నారని తెలిపారు. ప్రస్తుతం 50 శాతం కంటే ఎక్కువ మంది పిల్లలు ఆరు సంవత్సరాల వయస్సు తర్వాత పాఠశాలకు హాజరవుతున్నారని, దీనిని ప్రోత్సహించాలని మంత్రి శివన్‌కుట్టి అన్నారు.

# ఎన్నాళ్లీ ఆగడాలు!




సందేహం లేదు... న్యాయస్థానాలతో ఆంధ్రప్రదేశ్ పోలీసులు ఆటలాడుతున్నారు. పరిధులు గుర్తెరిగి విధినిర్వహణ చేయాలని పదిరోజులనాడు చెప్పినా తమ వెనకటి గుణం మానుకోవటానికి ససేమిరా అంటున్నారు. అందుకే ఏపీ హైకోర్టు మంగళవారం మరోసారి చీవాట్లు పెట్టవలసి వచ్చింది. హైకోర్టు ధర్మాసనం ముందు ప్రస్తావనకొచ్చిన ప్రేమ్‌కుమార్ కేసు విచిత్రమైనది. మాదిగ మహాసేన వ్యవస్థాపక అధ్యక్షుడైన ప్రేమ్‌కుమార్ రహదారుల బాగుకు నిధుల కోసం ఊరూరా టోల్‌గేట్లు పెడతామని ముఖ్యమంత్రి చంద్రబాబు చేసిన ప్రకటనపై వ్యంగ్యంగా, ప్రతీకాత్మకంగా ఒక చిన్న రూపకాన్ని సామాజిక మాధ్యమాల్లో పెట్టారు. దానిపై ప్రజల్లో మంచి స్పందన వచ్చింది. తాము కట్టే పన్నుల్లో రోడ్ సెస్ వంటివి ఉండగా ఇలా ప్రత్యేకించి మళ్లీ వసూలు చేయడమేమిటన్న చర్చ మొదలైంది. అందుకే సర్కారువారికి కంటగింపైంది. ఆయన్ను ముప్పుతిప్పలు పెట్టడమే ధ్యేయంగా తప్పుడు కేసు సృష్టించారు. 'మనోభావాలు' దెబ్బతిన్నాయని ఒక వ్యక్తి ద్వారా ఫిర్యాదు చేయించి కర్నూలునుంచి గుంటూరుకు ఆగమేఘాలమీద వచ్చి అర్ధరాత్రి అరెస్టుకు పూనుకున్నారు. ఇంగితం మరిచి ఆయన భార్య, కుమార్తెలపై దౌర్జన్యం కూడా చేశారు. ఇదొక్కటే కాదు... నిరుడు డిసెంబర్‌నుంచి ఇలాంటి కేసులెన్నో ఉన్నత న్యాయస్థానం దృష్టికి వస్తూనేవున్నాయి. ఆ పిటిషన్లపై విచారించిన న్యాయమూర్తులు హెచ్చరిస్తూనే వున్నారు. కానీ పోలీసులు నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారు. బహుశా ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా ఏలినవారే చూసుకుంటారన్న ధైర్యమేమో! హైకోర్టుతో చీవాట్లు తిన్న మరునాడే శ్రీ సత్యసాయి జిల్లా రామగిరిలో పోలీసుల తీరు ఈ సందేహాన్నే కలిగిస్తోంది. ఎంపీపీ ఎన్నికల్లో విప్ జారీ చేయటానికి అధికారులను కలవడానికెళ్లిన వైఎస్సార్ కాంగ్రెస్ నాయకులపై తెలుగుదేశం నేతలు దౌర్జన్యానికి దిగితే అడ్డుకోవాల్సిన పోలీసులు వైఎస్సార్ కాంగ్రెస్ నేతలపైనే తప్పుడు కేసు బనాయించి నిర్బంధంలోకి తీసుకున్నారు. నిద్రపోయేవారిని లేపవచ్చు... నిద్ర నటిస్తున్నవారిని తెలివిలోకి తీసుకురావటం సాధ్యమేనా? వీళ్లంతా కొత్తగా విధి నిర్వహణలో చేరినవారు కాదు. 'జీ హుజూర్' అంటే తప్ప జీతంరాళ్లు రాని వారు కాదు. ప్రజలు చెల్లిస్తున్న పన్నులద్వారా వచ్చే ఆదాయంతో నెలనెలా జీతభత్యాలు పొందు తున్నవారు. అంచెలంచెలుగా పదోన్నతులు పొందినవారు. కానీ పాలకులు మారేసరికి వీరిలో అపరిచితుడు బయటికొచ్చినట్టుంది. తప్పుడు వాగ్దానాలతో, ప్రత్యర్థులపై దుష్ప్రచారంతో, చడీ చప్పుడూ కాకుండా సాగించిన అక్రమాలతో అందలం ఎక్కిన పాలకులు ఎంతకాలం ఊరేగుతారు? వారిని నమ్ముకుని ఇష్టారాజ్యం చేయొచ్చనుకోవటం, తమకేమీ కాదనుకోవటం మంచిదికాదని అధికారులు గ్రహించాలి. ఈ పాలన కొడిగట్టి కొండెక్కాక తమ పరిస్థితేమిటన్న స్పృహ కలగాలి. అసలు దేశానికి రాజ్యాంగం ఉన్నదని, పౌరులకు దానిద్వారా హక్కులు సమకూరాయని, తమతో సహా అన్ని వ్యవస్థలూ వాటికి అనుగుణంగానే ప్రవర్తించాలని, ఉల్లంఘనలకు పాల్పడితే న్యాయస్థానాలు చూస్తూ ఊరుకోవని తెలుసుకోవాలి. ఈ దేశంలో న్యాయస్థానాలు ఎమర్జెన్సీ చీకటి రోజుల్లో సైతం నిర్భయంగా తీర్పులిచ్చిన ఉదంతాలున్నాయి. ఆ సంగతిని ప్రభుత్వమూ, పోలీసులూ కూడా తెలుసుకోవాలి. విధినిర్వహణ తీరుతెన్నులెలా వుండాలో తెలిపే మాన్యువల్ గురించి ధర్మాసనం పోలీసులకు గుర్తు చేయక తప్పలేదు. సాధారణ స్థాయి కానిస్టేబుల్ మొదలుకొని డీజీపీ వరకూ విధినిర్వహణ ఎలా వుండాలో, బాధ్యతలేమిటో తెలిపే మాన్యువల్ అది. ఎఫ్‌ఐఆర్‌ల నమోదు, దర్యాప్తు విధి విధా నాలూ, అధికారాల వినియోగంలో పాటించాల్సిన పద్ధతులు, పరిమితులు వగైరాలన్నీ అందులో నిర్దేశించివుంటాయి. పౌరులకుండే హక్కులేమిటో, విధినిర్వహణలో వాటిని పాటించాల్సిన అవసర మేమిటో మాన్యువల్ చెబుతుంది. హైకోర్టు భిన్న సందర్భాల్లో చేసిన వ్యాఖ్యలు గమనిస్తే ఈ మాన్యువల్‌ను పోలీసులు పట్టించుకోవటం మానేశారని అర్థమవుతుంది. కనీసం గుర్తు చేస్తున్నా దున్నపోతు మీద వానపడిన చందాన ప్రవర్తిస్తున్నారు. వర్రా రవీంద్రరెడ్డి, అవుతు శ్రీధర్‌రెడ్డి, పప్పుల వెంకటరమణారెడ్డి, బొసా రమణ వగైరాల అరెస్టుల విషయంలో పదే పదే చెబుతున్నా నిర్లక్ష్యంగా ప్రవర్తిస్తున్నారు. అందుకే పోలీసుల తీరు చూస్తే మాకు బీపీ పెరిగిపోతున్నదని ధర్మా సనం వ్యాఖ్యానించింది. అవసరాన్నిబట్టి కేసులు కాక, ఏదోవిధంగా కేసులు పెట్టాలి... ఎవరో ఒకర్ని అరెస్టు చేయాలని చూడటం సరికాదని హెచ్చరించింది. తమ ముందు దాఖలైన పత్రాలను పూర్తిగా పరిశీలించకుండానే మేజిస్ట్రేట్‌లు రిమాండ్ విధిస్తు న్నారని కూడా ఈ సందర్భంగా ధర్మాసనం అనటం గమనించదగ్గది. ప్రేమ్‌కుమార్ కేసు సంగతే తీసుకుంటే ఆయన అక్రమార్జనకు పూనుకున్నాడంటూ రూ. 300 స్వాధీనం చేసుకున్నట్టు పోలీసులు ఎఫ్‌ఐఆర్‌లో తెలిపారు. ఇంత హాస్యాస్పదంగా పెట్టే కేసుల్ని మేజిస్ట్రేట్‌లే తమ స్థాయిలో అడ్డు కోవచ్చు. అది లేకపోవటంవల్ల ఉన్నత న్యాయస్థానంలో కేసుల సంఖ్య పెరుగుతోంది. జిల్లా స్థాయిలో న్యాయవ్యవస్థ సక్రమంగా పనిచేయక పోవటంవల్ల బెయిల్ దరఖాస్తులు తమవద్దకు వెల్లువలా వచ్చిపడుతున్నాయని నిరుడు జూలైలో అప్పటి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ ఆందోళన వ్యక్తం చేశారు. గత సోమవారం కూడా సుప్రీంకోర్టు ధర్మాసనం బెయిల్ దరఖాస్తులపై కిందిస్థాయి కోర్టుల తీరును తప్పుబట్టింది. హైకోర్టు ధర్మాసనం తాజా వ్యాఖ్యల్ని తేలిగ్గా తీసుకుంటే చిక్కులు తప్పవని తెలుసుకోవాలి. నిబంధనలు గుర్తెరిగి మసులుకోవాలి.

# వికాస 'తిరస్కరణ'



ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఏ పథకం పొందాలన్నా, దరఖాస్తు చేసుకోవాలన్నా ఆధార్‌కార్డు తప్పనిసరి. కార్డులో మార్పులు, చేర్పులు చేసుకునేందుకు, కొత్తగా పొందడానికి, ఉన్నవారు ఫోన్ నెంబరును లింకు, పైగా తాజా ఫొటో చేర్చాలనే నిబంధనతో ఇంటిల్లిపాది 'మీసేవ', ఆధార్ అప్‌డేట్ కేంద్రాల చుట్టూ నిత్యం ప్రదక్షిణలు చేస్తున్న పరిస్థితి కనిపిస్తూనే ఉంది. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వకాలం నుంచి కొత్త రేషన్‌కార్డులు అందించకపోగా మార్పులకు కూడా నోచని దుస్థితి. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త రేషన్‌కార్డుల జారీకి హామీనిచ్చినా.. ప్రకటనలే తప్ప సరైన స్పష్టత లేదనే విమర్శలనేకం. ఈ నేపథ్యంలో ఆధార్ అప్‌డేట్ సమస్యలు, రేషన్‌కార్డుకోసం దరఖాస్తుదారుల తిప్పలు, వెరసి యువత అనేక సమస్యలు ఎదుర్కొంటున్నది. నిరుద్యోగ యువతీ, యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, బీసీ కార్పొరేషన్ల ద్వారా సబ్సిడీ రుణాలు ఇచ్చేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ వేదికగా రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రకటించారు. ఈ పథకం ద్వారా యాభై శాతం వరకు బ్యాంకుల ద్వారా రుణాలిప్పించి యూనిట్‌ను బట్టి రూ.40వేల నుంచి 80 వేల వరకు సబ్సిడీ ఇవ్వనున్నట్టు పేర్కొన్నారు. ఈ పథకానికి మార్గదర్శకాలు రాకపోయినా ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవడానికి ఏప్రిల్ ఐదు గడువు. గతంలో ఆయా కార్పొరేషన్ల ద్వారా సబ్సిడీ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న వారి డేటాను వెబ్‌సైట్ నుంచి తొలగించకపోవడంతో కొత్తగా దరఖాస్తులు ఎంట్రీ కావడం లేదు.దీంతో నిరుద్యోగ యువత ఇబ్బందుల ఇక్కట్లు అన్నీఇన్నీకావు. ఈ పథకానికి కూడా రేషన్ కార్డుతో ముడి పెట్టడంతో కార్డులు లేని వాళ్లు ఉపాధి కోల్పోవాల్సిన పరిస్థితి. దీంతో నిరుద్యోగుల కష్టాలు వర్ణణాతీతం. కొత్తగా పెండ్లయినవారు ప్రభుత్వ పథకాలు పొందడానికి ఉమ్మడి కుటుంబంలో ఉన్న రేషన్‌కార్డు నుంచి పేర్లు రద్దు చేసుకుని కొత్తకార్డుల కోసం దరఖాస్తు చేసుకున్నారు. వారికి కొత్తవి రాకపోగా, ఉన్న పాత రేషన్‌కార్డులో పేరు డిలీట్ కావడంతో తాజాగా ప్రభుత్వం ప్రకటించిన రాజీవ్ యువ వికాసం పథకం సైతం పొందలేకపోతున్నామని యువత ఆవే దన చెందుతున్నది. కొత్త రేషన్ కార్డులు జారీ చేసే విషయం ఎలా ఉన్నా.. కనీసం ఆ కార్డుల్లో మార్పులు, చేర్పులు చేసేం దుకు కూడా అవకాశం లేకపోవడంతో పేదలు తీవ్రంగా నష్టపోతున్నారు. దీంతో దరఖాస్తు దారుల పరిస్థితి 'కొండ నాలుకకు మందేస్తే..ఉన్న నాలుక ఊడిందన్న' చందంగా మారింది. మరోవైపు కోటి ఆశలతో రాజీవ్ యువ వికాసం పథకానికి యువత చేసుకుంటున్న దరఖాస్తులు తిరస్కరణకు గురవుతూ నిరుద్యోగ యువత ఆశలపై నీళ్లు కుమ్మరిస్తున్నాయి. కుటుంబంలో ఒక్కరికే అవకాశం కల్పించడమేగాక, రేషన్‌కార్డు ఉంటేనే పథకానికి అర్హులని సర్కారు షరతులు విధించింది. గత ప్రభుత్వంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ కార్పొరేషన్ల ద్వారా స్వయం ఉపాధి కోసం దరఖాస్తు చేసుకుని.. లబ్ధి పొందని వారికి ఈ సమస్య మెడకు గుదిబండలా మారింది. గతంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ కార్పొరేషన్ల ద్వారా స్వయం ఉపాధి అవకాశాలు పొందని వారు రాజీవ్ యువ వికాసం కింద దరఖాస్తులో ఆధార్ నంబర్‌ను నమోదు చేయగానే 'ఆల్రెడీ అప్లయిడ్' అని చూపుతోంది. వీరే కాకుండా.. వికలాంగులు ఆ శాఖ ద్వారా స్వయం ఉపాధి కోసం ఏడాది క్రితం దరఖాస్తు చేసుకున్నవారి పరిస్థితీ అంతే. అసలు వీరిలో లబ్ధిదారుల ఎంపికే జరగలేదు. కానీ, యువ వికాసం కింద దరఖాస్తు కోసం ప్రయత్నిస్తే అప్లరు చేసినట్టే సైట్‌లో కనిపిస్తోంది. ఈ పరిణామాలతో స్వయం ఉపాధి పొందాలనుకున్న నిరుద్యోగ యువత తీవ్ర నిరాశలో పడింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కార్పొరేషన్లు చాలా కాలం నుంచి నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అందించే ప్రక్రియను నిలిపేశాయి. దీంతో ప్రస్తుతం రాజీవ్ యువ వికాసం పథకం ఒక ఆశాజ్యోతిగా ఉంది. దీనికితోడు ఈ బడ్జెట్‌లో ప్రభుత్వం ఈ పథకానికి రూ.ఆరు వేల కోట్లు కేటాయించడంతో దాదాపు ఐదు లక్షల మందికి స్వయం ఉపాధి కల్పించే అవకాశాలున్నాయి. అదే కనుక సక్రమంగా అమలు జరిగితే యువత నెత్తిన సర్కార్ పాలు పోసినట్టే. ఒకవైపు దరఖాస్తుకు గడువు చూస్తే ముంచుకొస్తుంది. మరోవైపు ఈ ఇబ్బందులు యువతను కలవర పెడుతున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సత్వరమే రేషన్ కార్డులను జారీ చేసి, దరఖాస్తు చేసుకునే గడువును పొడిగించాలి. కనీసం గతంలో చేసిన దరఖాస్తులనైనా పరిగణనలోకి తీసుకోవాలి. అదే విధంగా గతంలో దరఖాస్తుదారులు నమోదు చేసిన వివరాలను అధికారులు తొలగించకపోవడం వల్లే తలెత్తుతున్న సమస్యలను సైతం పరిష్కరించాల్సిన అవసరం ఏంతైనా ఉంది. దీనిపై ఇప్పటికైనా స్పష్టత ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. లేదంటే అంతిమంగా నష్టపోయేది పేదపిల్లలే..ఉద్యోగాల కోసం కళ్లు కాయలు కాసేలా ఎదురుచూసే అభాగ్యులే.

# తెలంగాణకు 555 టీఎంసీలు కేటాయించినా ఏపీకి నష్టం ఉండదు



హైదరాబాద్: కృష్ణా జలాల్లో తెలంగాణకు 555 టీఎంసీలు కేటాయించినా, ఏపీకి నష్టమేమీ ఉండదని బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్‌కు తెలంగాణ ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాది సీఎస్ వైద్యనాథన్ స్పష్టం చేశారు. ఏపీ బేసిన్ బయట ప్రాంతాలకు కృష్ణా జలాలను ఏ మేరకు మళ్లిస్తోందని ట్రిబ్యునల్ చైర్మన్ జస్టిస్ బ్రిజేష్‌కుమార్ ప్రశ్నించగా.. ఉమ్మడి రాష్ట్రంలో అంతర్గత ఏర్పాటు ద్వారా 512 టీఎంసీలను ఏపీ వినియోగించుకుంటోందని వైద్యనాథన్ వివరించారు. ఇందులో ఇతర బేసిన్‌లకు 323 టీఎంసీలను మళ్లిస్తోందని, కృష్ణా బేసిన్‌లో 189 టీఎంసీలను మాత్రమే వినియోగిస్తోందని తెలిపారు. ఢిల్లీలో జస్టిస్ బ్రిజేష్‌కుమార్ అధ్యక్షతన జస్టిస్ రామ్మోహన్‌రెడ్డి, జస్టిస్ ఎస్.తాళపత్ర సభ్యులుగా ఉన్న ట్రిబ్యునల్ ఎదుట బుధవారం మూడోరోజు తన వాదనలు కొనసాగించారు.

### ఉమ్మడి రాష్ట్రంలో అన్యాయం

ఏపీలో కృష్ణా డెల్టాకు డ్రెయిన్ల కింద 43.2 టీఎంసీలు, పోలవరం ప్రాజెక్టు నుంచి మళ్లించే 80 టీఎంసీల గోదావరి జలాలు అందుబాటులో ఉన్నాయని ట్రిబ్యునల్‌కు వైద్యనాథన్ వివరించారు. పోలవరం ప్రాజెక్టుకు దిగువన గోదావరిపై పట్టిసీమ ఎత్తిపోతలను ఏపీ నిర్మించిందని, 2015 నుంచి ఆ ఎత్తిపోతల ద్వారా గోదావరి జలాలను కృష్ణా డెల్టాకు తరలిస్తోందన్నారు.

పట్టిసీమ ఎత్తిపోతల ద్వారా ఏడాదిలో 100 టీఎంసీలను కృష్ణా డెల్టాకు తరలిస్తున్నారని చెప్పారు. కృష్ణా బేసిన్‌లో 2023-24లో తీవ్రమైన నీటి కొరత ఉందని, ఆ ఏడాది శ్రీశైలం ప్రాజెక్టులోకి కేవలం 145 టీఎంసీల ప్రవాహం మాత్రమే వచ్చిందన్నారు. అయినాసరే కృష్ణా డెల్టా కింద దాదాపు 125 టీఎంసీలను ఏపీ వినియోగించుకుందని వివరించారు. ఇందులో పట్టిసీమ ఎత్తిపోతల ద్వారా తరలించిన జలాలే 40 టీఎంసీలన్నారు. ఏపీలోని ప్రాజెక్టులకు అదనపు నీటి వనరులు అందుబాటులో ఉన్నాయని.. అక్కడ ఆదా చేసిన నీటిని తెలంగాణలో బేసిన్‌లోని ప్రాజెక్టులకు కేటాయించాలని కోరారు.

### ఎస్‌ఆర్‌బీసీ, ఎస్‌ఎల్‌బీసీ ఒకేసారి చేపట్టినా...

శ్రీశైలంఎడమ గట్టు కాలువ(ఎస్‌ఎల్‌బీసీ)ని నల్లగొండ, వరంగల్, ఖమ్మం జిల్లాలకు గ్రావిటీ ద్వారా 150 టీఎంసీలను అందించడానికి ప్రతిపాదించారన్నారు. కానీ.. ఈ పథకానికి నీటిని కేటాయించాలని కేడబ్ల్యూడీటీ-1 ఎదుట ఉమ్మడి రాష్ట్రం ఒత్తిడి చేయలేదని వివరించారు. ఉమ్మడి రాష్ట్రంలో ఆంధ్ర ప్రాంతంలో ఇతర బేసిన్‌లలోని ప్రాజెక్టులకు నీటిని తరలించేందుకు ప్రాధాన్యం ఇచ్చిందన్నారు. శ్రీశైలం కుడి గట్టు కాలువ(ఎస్‌ఆర్‌బీసీ), ఎస్‌ఎల్‌బీసీలను 1980లో ఒకేసారి చేపట్టారని.. ఎస్‌ఎల్‌బీసీకి మిగులు జలాలుగా కేటాయించగా, ఎస్‌ఆర్‌బీసీకి 75 శాతం లభ్యత కింద నికర జలాలను ఉమ్మడి రాష్ట్రం కేటాయించిదని ట్రిబ్యునల్‌కు వివరించారు. కేడబ్ల్యూటీ-2 ఎదుట ఎస్‌ఆర్‌బీసీకి నికర జలాలను కేటాయించాలని కోరకుండా.. బేసిన్ బయటకు నీటిని తరలించే తెలుగుగంగ ప్రాజెక్టుకు నీటిని కేటాయించాలని ఉమ్మడి రాష్ట్రం ట్రిబ్యునల్‌పై ఒత్తిడి తెచ్చిందని వివరించారు.

### ఏప్రిల్ 15కు వాయిదా

కృష్ణా జలాలను రెండు రాష్ట్రాలకు పంపిణీ చేయడంపై బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్ మూడు రోజుల విచారణ బుధవారం ముగిసింది. విచారణను ఏప్రిల్ 15-17కు ట్రిబ్యునల్ వాయిదా వేసింది. తెలంగాణ ప్రభుత్వం తరఫున తుది వాదనలను వినగా, తదుపరి వాదనలను ఏప్రిల్ 15 నుంచి చేపట్టే విచారణలో వింటామని ట్రిబ్యునల్ పేర్కొంది.

